నేటి దినపత్రిక
సూర్య
శనివారం
30 జూన్
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా -ఎన్టీఆర్

## వెంగళాయపాలెంలో జోరుగా..

# అక్రమ నీటి దందా..!



- నిత్యం పదుల సంఖ్యలో నీటి ట్యాంకర్లు చక్కర్లు
- నెలకు రూ.లక్షల్లో సంపాదిస్తున్న నీటి అక్రమ వ్యాపారులు
- రోజురోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాలు
- నిద్రావస్థలో సంబంధిత శాఖల అధికారులు
- చర్యలు తీసుకోవాలంటున్న బీజేపీ నాయకులు భగవాన్ దాస్

### ఇష్టారాజ్యాంగ నీటి అక్రమ రవాణా

గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వెంగళాయపాలెం గ్రామంలో పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమ మంచి నీళ్ల వ్యాపారం మూడు ఆటోలు ఆరు ట్యాంకర్లుగా సాగుతోంది. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నీటి ఎద్దడి, కలుషిత నీరు, ఉప్పు నీరుతో పాటు కొన్నిచోట్ల భూగర్భజలాలు అడుగంటడంతో వాటర్ ట్యాంకర్లకు మరింతగా డిమాండ్ పెరిగింది. 10000 లీటర్ల ట్యాంకర్లతో విక్రయిస్తున్నారు. అడ్డగోలుగా భూగర్భ జలాలు తోడి వ్యాపారం చేస్తున్నారు.







**గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

వెంగళాయపాలెంలో జరిగే నీటి దందా మొత్తం నిబంధనలకు పూర్తి విరుద్ధంగానే సాగుతోంది. వాల్టా చట్టాల్ని అతిక్రమించి మరోవైపు డొమెస్టిక్ విద్యుత్ వినియోగం చేసి వ్యాపారం చేస్తున్నా ఇటు రెవిన్యూ అటు విద్యుత్ శాఖ నిద్రమత్తులో ఉండడంతో బోర్ల ద్వారా నీటిట్యాంకర్ల వ్యాపారం చేస్తున్న వారి ఆగడాలకు అడ్డుకట్టలేకుండా పోయింది. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్న ట్యాంకర్ల నిర్వాహకులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ వినిపిస్తుంది. ఒక ప్రక్క భూగర్భ జలాలను కాపాడుకోవాలని, ప్రతీ నీటి బిందువును సంరక్షించుకోవాలని పాలకులు, పర్యావరణ ప్రేమికులు పదేపదే గత కొంతకాలంగా చెబుతున్నప్పటికి, జలదోపిడీ దారులు మాత్రం

మిగతా 3లో..

# వ్యవసాయానికి కూలీలేరి..!



- రేట్లు పెరిగినా దొరకని కూలీలు
- భారంగా మారిన వ్యవసాయం
- ఈ ఏడాది మళ్లీ పెరగనున్న వరి నాట్లు
- మెట్ట పంటల సాగులోను తప్పని ఇబ్బందులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఈ ఏడాది వ్యవసాయ పనులు చేయడానికి కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో జిల్లాలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క కూలికి రోజుకు రూ.700 ఇస్తామని చెబుతున్న వారు దొరకడం కష్టంగా మారింది. గత ఏడాది గుంటూరు జిల్లాలో ఎద పద్ధతిలో వరి పంట సాగుచేసిన రైతులు ఈ వాతావరణ పద్ధతులు అనుకూలించకపోవడంతో వరి నార్లు పోసుకునే పనిలో ఉన్నారు. దీనివల్ల ఎకరానికి రూ. 8 నుంచి రూ.10 వేల వరకు అదనంగా ఖర్చులు అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి, మిర్చి పంటల సాగులో కూడా ఈ ఏడాది వ్యవసాయ ఖర్చులు పెరిగే అవకాశం ఉందని అన్నదాతలు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఎద పద్ధతిలో వరి విత్తనాలు నాటినా, చాలాచోట్ల వర్షాల మూలంగా విత్తనాలు నాటలేక పోయారు...

3లో..

## పెనుమాకలో పెన్షన్ల పంపిణీ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- ఉదయం 6 గంటలకే పెన్సిల్ పంపిణీ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తాడేపల్లి మండలం పెనుమాకలో జులై 1వ తేదీన ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున అధికారులందరు సమన్వయంతో విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. శనివారం

మిగతా 3లో..



### ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్టర్ల పని తీరుపై విజిలెన్స్

# విచారణకు ఆదేశం

## అలసత్వం, నిర్లక్ష్యం సహించేది లేదు

**జి జి హెచ్‌లో కాంట్రాక్టుల నిర్వహణపై పెమ్మసాని ఆగ్రహం**

**విచారణ జరిపించాలని కలెక్టర్ కు ఆదేశాలు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలు, తదితర కాంట్రాక్టుల పై విజిలెన్స్ విచారణ జరపాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ని ఆదేశించారు.. శనివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలు ఆయన తనిఖీ చేశారు. అక్కడ జరుగుతుంది నిర్మాణాలను పరిశీలించారు. పనుల్లో ఏ స్థాయిలో తప్పు జరిగిందనేది వెలికి తీయాలన్నారు.. ఆసుపత్రిలో సౌకర్యాలు,

మిగతా 3లో..

## ప్రభుత్వానికి ప్రజానీకానికి వారధిగా పనిచేయాలి

**తెలుగుయువతకు దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా తెలుగుయువత తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజానీకానికి వారధిగా తెలుగుయువత పనిచేయాలని గుంటూరు తెలుగుయువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఇప్పటివరకు ఇటీవల వరకు వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపైన వివిధ రూపాలలో పోరాడామని ఇకనుండి తెలుగుదేశం ప్రభుత్వం చేయబోతున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్తామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు.

## మచ్చలేని ఉద్యోగిగా సేవలు అందించడం అభినందనీయం: జడ్పీ చైర్మన్ క్రిస్టిన



**గుంటూరు మేజర్ న్యూస్** 41 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఎటువంటి ఆరోపణలు లేకుండా అందరి మన్ననలు పొందడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ హెని క్రిస్టిన పేర్కొన్నారు గుంటూరు జిల్లా పరిషత్ లో జడ్పీ చైర్మన్ డ్రైవర్ గా పనిచేసే శనివారం ఉద్యోగ విరమణ చేసిన షేక్ అబ్దుల్ సలాం కు జరిగిన వీడ్కోలు సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ అబ్దుల్ సలాం డ్రైవర్ గా తన సేవలను అందించడమే కాకుండా అందరితో మంచిగా ఉండేవారని తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ కూచిపూడి విజయ మాట్లాడుతూ కొత్తగా చైర్పర్సన్ వస్తే అటెండర్ నుంచి ఇతర ఉద్యోగులను కూడా మార్చుకుంటారని అయితే సలాం 12 మంది జడ్పీ చైర్మన్ దగ్గర 10 మంది కలెక్టర్ల వద్ద పనిచేసే మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో మోహన్ రావు అకౌంటెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు రామచంద్రరావు పంచాయతీరాజ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘ కార్యదర్శి కూచిపూడి మోహన్ రావు పలువురు పాల్గొన్నారు ఈ సందర్భంగా సలాం దంపతులను వారి మాతృమూర్తిని ఘనంగా సత్కరించారు అదేవిధంగా ఇటీవల పదవి విరమణ చేసిన జడ్పీ ఉద్యోగి డేవిడ్ పాల్ ను కూడా ఘనంగా సత్కరించారు

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మంచి రోజులు

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే- గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు, ఇబ్బందులు మరియు రోగులకు అందే వైద్య సదుపాయాలు తదితర అంశాల పై కేంద్ర సహాయ మంత్రి గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి. అనంతరం ప్రభ్యుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అనేక సమస్యలు మా దృష్టికి తీసుకొని రావటం జరిగినది. ఈ సమస్యలను కలెక్టర్, సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లటం, ఇవన్నీ సత్వరమే పరిష్కారం అయ్యే విధముగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాము.నెల,రెండు నెలల్లోనే ఇవన్నీ పరిష్కారం అయ్యే విధాముగా చర్యలు తీసుకొబోతున్నాము. త్వరలోనే గుంటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మంచి రోజులు రాబోతున్నాయని గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేసారు.

## మంగళగిరి నియోజకవర్గ మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా 'స్త్రీ శక్తి' కార్యక్రమం

- **మంత్రి నారా లోకేష్ సహకారంతో 100 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ**
- **స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్**
- **నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు**



**మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్ :** మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 57వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 100 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ 'స్త్రీ శక్తి' కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్త్రీ శక్తి ద్వారా నియోజకవర్గంలోని మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడమే కాకుండా వారికి దుస్తుల రూపకల్పనలో నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎప్పుడూ లేనటువంటి అభివృద్ధిని నారా లోకేష్ చేసి చూపిస్తారని అన్నారు. మహిళల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ పాలనలో అయిదేళ్లూ అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడీ సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీ సామ్రాజ్యం, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, నియోజకవర్గ అంగన్వాడి సెల్ కార్యదర్శి గడ్డిపాటి తులసి, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబిరాణి, మంగళగిరి మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కానూరి రమాదేవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి ఉడత లావణ్య, అంచే విజయలక్ష్మి, కోనేరు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో "నువ" డైమండ్స్ కలెక్షన్స్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** 13 దేశాల 350 షోరూములతో బలమైన రిటైల్ నెట్వర్క్ తో విస్తరించి ప్రపంచ వ్యాప్తంగా ఆరవ అతిపెద్ద జ్యువెలరీ రిటైల్ గా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యూఏఈ లో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్ లో "నువ" పేరుతో తమ సరికొత్త వజ్రాభరణాల సేకరణను ఆవిష్కరించారు.ప్రఖ్యాత భారత సినీ నటి కరీనాకపూర్ ఖాన్ ఈ "నువ" కలెక్షన్ ను అంబాసిడర్ గా పరిపూర్ణత చేకూర్చారు.ఇకపై భారతదేశంలోని షోరూములలో నువ సేకరణ అందుబాటులో ఉన్నాయి.యూ ఏ ఈ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో అధికారికంగా ప్రారంభించిన తర్వాత గుంటూరులోని మలబార్ షోరూమ్ లో శనివారం ఈ సరికొత్త కలెక్షన్ ను మలబార్ మేనేజ్మెంట్ టీం సభ్యుల సమక్షంలో ముఖ్యఅతిథిగా రేష్మ ధరియా సమక్షంలో ఆవిష్కరించబడింది.అనంతరం స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు మాట్లాడుతూ పకృతి ప్రసాదించిన సంక్లిష్టమైన ఆకృతులు, అలలు, వివిధ రూపాలు మడతలు ,మరియు అల్లికల నుండి ప్రేరణ పొంది విలాసవంతమైన వజ్రభరణాలుగా అద్భుతంగా రూపొందించబడిన ఒక వేడుక ఈ నువ సేకరణ అని అన్నారు. సహజ ప్రపంచంలో కనిపించే గాంభీర్యం నుండి ప్రేరణ పొందటం ద్వారా సేకరణలోని ప్రతి అంశం ఎంతో సూక్ష్మంగా రూపొందించబడింది.జీవితంలోని హెచ్చుతగ్గులను సమపాళ్లలో తీసుకునే పరిపూర్ణ మహిళ వలె అద్భుతమైన క్లిష్టమైన కళాకృతి ఉద్భవించేలా తయారు చేయబడింది.వారు కంటున్న కలలలో వారు ఎప్పుడూ ఉన్నతంగా మరియు స్థిరంగా నిలబడి ఉంటారని స్త్రీలలో మూర్తిభవించిన గాంభీర్యం బలం మరియు దయకు ప్రతి ఆభరణం నిదర్శనంగా నిలబడుతుందని అన్నారు. మలబార్ గ్రూపు ఆవిర్భవించినప్పటి నుండి కార్పొరేట్ సామాజిక బాధ్యత అనేది ఒక ప్రాథమిక నిబద్ధత గా పాటిస్తుంది.సంస్థ యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాలలో పర్యావరణ సామాజిక అండ్ పాలన సూత్రాలు సమగ్రంగా అమలు పరుస్తుంది.మలబార్ గ్రూపు యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం, గృహ నిర్మాణం, ఆకలి తీర్చటం, విద్య, పర్యావరణం, మహిళ సాధికారత ముఖ్య అంశాలుగా కొనసాగుతున్నాయి.

## నామినేటెడ్ పదవుల్లో నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి వినతి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు గడిచిన ఏడున్నర దశాబ్దాల కాలంలో నాయీబ్రాహ్మణులు క్షవర వృత్తిదారులుగా వైద్యులుగా వాయిద్య కళాకారులుగా అనాదిగా ఈ సమాజంలో సేవలు అందిస్తూనే ఉన్నారు.రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా చేయూతలేక జీవితాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయని ఇప్పటివరకు రాజకీయ వివక్షత గురైనటువంటి నాయీబ్రాహ్మణులకు శాసనమండలిలో నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రతినిధి వర్గం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార ప్రసారాల శాఖ మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బార్బర్ వృత్తిదారులకి,వాయిద్య కళాకారులకి ఆధునికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం శిక్షణా తరగతులు నిర్వహించి 25 లక్షల రూపాయలు సబ్సిడీ రుణాలు ఏర్పాటు చేయాలని, నాయీ బ్రాహ్మణ క్షవర వృత్తిలోకి కార్పొరేట్ శక్తులు రంగ ప్రవేశం చేయకుండా పేటెంట్ హక్కు కల్పించాలని, బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ భారతరత్న అవార్డు గ్రహీత కర్పూర ఠాగూర్ విగ్రహాన్ని ఆంధ్రాలోని అన్ని జిల్లాలలో జిల్లా హెడ్ కోటర్స్ ప్రధాన కూడలిలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలని గుంటూరు నగరంలో కూడా ప్రధాన కూడలిలో ఠాగూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, గుంటూరు నగరంలో సఫియులు కాలం చేసిన ప్పుడు ఇబందులు ఎదురవుతున్నందున నాయీబ్రాహ్మణులకు అపరకర్మల సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, ఇప్పటివరకు బీసీలకు మంత్రిత్వ శాఖ లేకపోవడం వలన అనే అనేక రంగాలలో సమస్యలు పెరిగిపోయి ఉన్నాయి కనుక కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని నాయీబ్రాహ్మణులపై ఎంబీసీ లపై దాడులు అధికమవుతున్న దృష్ట్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టం ఏర్పాటు చేసి న్యాయం చేయవలసిందిగా డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రతినిధి వర్గం అందజేయడం జరిగింది. కేంద్రమంత్రి పెమ్మసాని స్పందిస్తూ రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి సమస్యలు ఏమున్నప్పటికీ కూడా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యని శాయి శక్తుల ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. తొలుత పెమ్మసానిచంద్ర శేఖర్ కేంద్రమంత్రి ఐన సందర్భంగా పెమ్మసాని స్థానిక క్యాంపు కార్యాలయంలో నాయీబ్రాహ్మణ జేఏసీ ప్రతి వర్గం దుశ్యాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కన్వీనర్ తిరువళ్లూరు హరినాథ్ బాబు కో కన్వీనర్ గుంటుపల్లి అనిల్ కుమార్ ఎలమంచి లక్ష్మీనారాయణ నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం గుంటూరు అర్బన్ కమిటీ ఉపాధ్యక్షులు పి శ్రీమన్నారాయణ నాగులు వంచి తదితరులు ఉన్నారు.

# వ్యవసాయానికి కూలీలేరి..!

జిల్లాలో వ్యవసాయ కూలీలకు తీవ్ర కొరత ఏర్పడింది, సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతుండటంతో కూలీలు దొరకడం కష్టతరంగా మారింది, దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విత్తనాలు నాటే సమయంలో కూలీలకు డిమాండ్ ఏర్పడటంతో రోజుకు రూ.700 వరకు కూలీ చెల్లించే పరిస్థితులు ఏర్పడ్డాయి, దీనివల్ల వ్యవసాయంలో ఖర్చులు పెరిగి గిట్టుబాటు కాక రైతులు ఆర్థికంగా ఈ ఏడాది వరి విత్తనాలు ఎదబెట్టే సమయంలో వర్షాలు ఎక్కువగా ఉండటంతో రైతులు మళ్లీ నారులు పోయడానికి జిల్లాలో అత్యధికంగా సుమారు లక్షల ఎకరాల్లో సాగవుతున్న పత్తి పంటకు, 3 లక్షల ఎకరాల్లో సాగవుతున్న వరి పంటలకు విత్తనాలు నాటేందుకు, నాట్లు వేసేందుకు కూలీలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంలో అదునూతన యంత్రాలు అందుబాటులో ఉన్నా వాతావరణ పరిస్థితులు సహకరించక పోవటంతో ఈ ఏడాది కూలీలతోనే వ్యవసాయ పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. గత మూడేళ్ల క్రితం వచ్చిన కరోనా ప్రభావంతో పట్టణాలు విడిచి గ్రామాలకు తరలివెళ్లిన ప్రజలు పొలం బాట పట్టారు. తమకున్న ఎకరం, రెండెకరాల భూమిని సాగుచేసుకొని పల్లెలోనే బతుకుదామనే నిర్ణయానికి వచ్చారు, వాతావరణం సహకరించడం, సకాలంలో వర్షాలు కురియడంతో నేల తల్లిని నమ్ముకుని పొలం పనులు మొదలు పెట్టారు, ఈ మార్పులతో రాష్ట్ర వ్యవసాయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి, సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో ఒక్క సారిగా కూలీల కొరత ఏర్పడింది, గతంలో కూలీలుగా ఉన్న వారు ప్రస్తుతం స్వయంగా భూములు సాగు చేస్తుండటంతో కూలీలు దొరకని పరస్థితి ఏర్పడింది, దీంతో విత్తనాలు నాటే సమయం దాటి పోతుందని రైతులు ఆందోళనచెందుతున్నారు.

**పత్తి , వరి పంటలకు కూలీల కష్టాలు**

జిల్లాలో అత్యధికంగా సాగవుతున్న లక్షల ఎకరాల పత్తి, నాలుగు లక్షల ఎకరాల్లో వరి పంటలకు కూలీ కష్టాలు ఏర్పడ్డాయి,బుతుపవనాల రాకతో సాగుకు కావల్సినంతగా వ్యవసాయ భూములు తడిసాయి. ఈ సమయంలో పత్తి విత్తనాలు నాటితే మొలకలు బాగావచ్చి పంట ఏపుగా పెరిగే అవకాశాలున్నాయి. కొన్నిచోట్ల వర్షాలు ఎక్కువగా పడి సకాలంలో విత్తనాలు నాటకపోవడం వలన పంటల దిగుబడులు తగ్గే అవకాశాలున్నాయి. పత్తి విత్తనాలను నాటేందుకు ఎలాంటి అధునాతన యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో తప్పని సరిగా మనుషులే నాటాల్సి వస్తుంది. వరి సాగులో డ్రం సీడ్ పద్ధతి చేపట్టేందుకు సరిపడా యంత్రాలు రైతుల చెంత లేకపోవడంతో కూలీలను ఆశ్రయించాల్సి వస్తుంది. సరిపడా కూలీలు లేకపోవడంతో పంటలను సరైన సమయాల్లో సాగుచేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.

**రూ.700 వరకు డిమాండ్ చేస్తున్న కూలీలు.**

గతంలో కూలీలుగా ఉన్న చాలా మంది ప్రస్తుతం తమకున్న ఎకరం, రెండెకరాలను సాగు చేయడం, లేదా కౌలుకు భూమి తీసుకొని సాగు చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. పట్టణాల్లో ఉపాధి కోల్పోయిన యువత పొలంబాట పట్టడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. స్వయంగా సాగు పనులు చేపట్టడంతో ముందుగా సొంత పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలీలు వెళుతున్నారు, దీంతో ఒక్క సారిగా కూలీల డిమాండ్ పెరిగింది. రోజుకు రూ.700 చెల్లిస్తే కూలీలు పనుల్లోకి వస్తున్నారు, కూలీ కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తుగా అడ్వాన్స్ ఇచ్చి మరీ వ్యవసాయ పనులకు తీసుకువెళ్తున్నారు. దీంతో వ్యవసాయ పనుల్లో ఈ ఏడాది కూలీల డిమాండ్ బాగా పెరిగింది.

ఈ ఏడాది 4 ఎకరాల్లో పత్తిపంట సాగు చేపట్టాం, ఇటీవల కురిసిన వర్షాలుకు భూబాగం తడవడంతో విత్తనాలు నాటుతున్నాం, మా గ్రామంలోని కూలీలు ఈ ఏడాది కొత్తగా సాగు పనులు చేపట్టారు, వాళ్ల పొలంలో పనులు పూర్తయ్యాకే ఇతరుల పొలంలో కూలికి వస్తున్నారు. దీంతో కూలికి డిమాండ్ బాగా పెరిగింది. సరైన సమయంలో విత్తనాలు నాటుతామో లేదో అనే ఆందోళన ఏర్పడుతోందని కొంతమంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

రోజుకు రూ.700ల వరకు కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఇంత మొత్తంలో కూలి చెల్లించిన

కూలీల కొరత మాత్రం తీరటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే అది కూలీ ధలు కూడా భారీగా పెరిగాయి, రోజుకు రూ.700 చెల్లిస్తే కాని కూలీలు రావడం లేదు, దీంతో పెట్టుబడి ఖర్చులు గతేడాదికంటే ఈ సారి బాగా పెరిగాయి, ఎరువులు, విత్తనాలు ధరలు కూడా పెరిగాయి. పెట్టుబడులు పెరుగుతున్నాయి కాని మద్దతు ధర మాత్రం పెరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వెంగళాయిపాలెంలో జోరుగా అక్రమ నీటి దందా..

(మొదటిపేజీ తరువాయి)

అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నీటి వ్యాపారమే లక్ష్యంగా చేసుకుని ధనార్జనే ధ్యేయంగా యదేచ్చగా నీటిని అమ్ముకుంటున్నారు. పెద్దఎత్తున నీటి వ్యాపారం జరుగుతోందని అధికారులకు తెలిసినప్పటికి తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ రోజులను దాటవేస్తున్నారు. భూగర్భజలాలను విధ్వంసం చేస్తూ మోటార్ల ద్వారా నీటిని తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యవహారం వెంగళాయిపాలెంలో జరుగుతోంది. ఇప్పటివరకు చెరువులు, కుంటలు, కాలువలు, కబ్జాలకు గురి కావడం చూశాం కానీ అక్రమంగా బోర్లు వేసి మోటార్ల ద్వారా నీటిని తోడేసి అమ్ముకోవడం ఒక్క వెంగళాయిపాలెంలోనే చూస్తున్నాం. ప్రతిరోజూ వేల లీటర్ల నీటిని మోటార్ల ద్వారా తోడుతూ రూ.లక్షలు గడిస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్న విషయం తెలిసినా పంచాయితీ అధికారులు కాని, సిబ్బంది కాని నిలిపే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అధికారుల అండ కొండంతగా ఉండటంతో అక్రమ నీటి వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోయాయి.

**భూగర్భ జలాలను కాపాడుకోలేకపోతే భవిష్యత్ తరాల పరిస్థితి ప్రశ్నార్థకం.. బీజేపీ సీనియర్ నాయకులు భగవాన్ దాస్**



వెంగళాయిపాలెంలో నిత్యం జరుగుతున్న అక్రమ నీళ్ళ వ్యాపారాన్ని, రోజురోజుకు తరుగుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు, ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కొండముది భగవాన్ దాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా గత కొంతకాలంగా మినరల్ పేరుతో జనరల్ వాటర్‌ని కొంతమంది నిర్వాహకులు విక్రయిస్తున్నారని చెప్పారు. ఇక ట్యాంకర్ల ద్వారా ఇష్టారాజ్యంగ రోజూ కొన్ని వేల లీటర్లను గుంటూరు, చుట్టుపక్కల ప్రాంతాలకు పంపుతూ డబ్బులు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో 50-100 అడుగుల లోతులో నీళ్లు పడేవని నేడు అక్రమంగా చేస్తున్న నీటి దందా, ఇష్టారాజ్యంగ అనుమతుల్లేని బోరుబావుల డ్రిల్లింగ్ కారణంగా ప్రస్తుతం భూగర్భ జలాలు 200-300 ఫీట్లకు పడిపో యాయని మండిపడ్డారు. ఒక్క వెంగళాయిపాలెం గ్రామం లోనే పదుల సంఖ్యలో అనుమతులు లేని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొ చ్చాయంటే ఇక్కడ నీళ్ల వ్యాపారం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవ చ్చన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ నీటి వ్యాపా రాన్ని అరికట్టాలని లేని పక్షంలో భవిష్యత్ తరాల పరిస్థితి ప్రశ్నార్థకంగానే మిగిలిపోయే ప్రమాదాలు ఉన్నాయని భగవాన్ దాస్ వివరించారు.

# ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్టర్ల పని తీరుపై విజిలెన్స్ విచారణకు ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

పార్కింగ్, సి. టి స్కాన్ సమస్యలకు పరిష్కారం చూపాలి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలెక్టర్ నాగలక్ష్మి కి సూచించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్ లో గల సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, అధికారులతో పెమ్మసాని శనివారం సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డ్, క్యాజువాలిటీ, ఎం.ఆర్.ఐ విభాగం, ఐ.సి.యు, అడ్వాన్స్ ఐ సి యు విభాగాలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలు, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డు రిస్ట్రక్చర్, ఈ.సీ.జీ యంత్రాల అదనపు అవసరాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ పార్కింగ్ ప్రాంగణం విస్తరించాలని, రోగుల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కోరారు.

**సి.టీ. స్కాన్ యంత్రం రిపేర్లు..**

సమావేశంలో భాగంగా పలు సౌకర్యాల గురించి మాట్లాడుతూ సి.టి స్కాన్ పనితీరుపై వైద్యులను కేంద్ర సహాయ మంత్రి వివరాలు అడిగారు. కాగా గడిచిన ఏడాది కాలంగా సి.టి స్కాన్ పనిచేయడం లేదని, సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించినా స్పందించడం లేదని సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ వివరించారు. దీనిపై పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సి.టి స్కాన్ పనిచేయకపోతే, నేటికీ కారణాలు చెబుతున్న అధికారుల తీరుపై ఆయన సీరియస్ అయ్యారు. తక్షణమే సి.టి స్కాన్ యంత్రాలకు రిపేర్లు పూర్తి చేయించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు

**అరకొర నిర్మాణాలు..** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మితమవుతున్న నిర్మాణాలకు సంబంధించి సమావేశంలో ఆయన అధికారులను వివరాలు అడిగారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్ భవనం నిర్మించాలని గతంలో నిర్ణయాలు జరిగాయి. అందుకు తగ్గట్టుగానే మాజీ ఎంపీ గల్లా జయదేవ్, దాతల నిధులను సమకూర్చారు. అయితే ఎన్ని గడుస్తున్నా ఆ నిర్మాణాలు నేటికీ పూర్తి కాకపోవడంపై సమావేశంలో పెమ్మసాని విస్మయం వ్యక్తం చేశారు. అప్పటి డి.పి.ఆర్ లకు అనువుగా నిధులు విడుదలై ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాకపోవడం, అందుకు అధికారులు చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో, నిర్మాణాల కాంట్రాక్టర్లపై విజిలెన్స్ విచారణకు కలెక్టర్ కు ఆయన ఆదేశించారు. తప్పు చేసింది నిజమే అయితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ స్థాయిలో తప్పు జరిగిందో పూర్తి వివరాలను వెలికి తీయాలని కలెక్టర్ కు కేంద్ర సహాయ మంత్రి ఈ సందర్భంగా సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీని త్వరలోనే ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలోనే జీజీహెచ్ లో సౌకర్యాలలేమి, లోపాలు, సమస్యలపై విచారణ జరిపించాలని అధికారులకు స్పష్టం చేశారు.

**పలు సమస్యలపై..** అలాగే ప్రభుత్వపత్రిలోని సౌకర్యాల లేమి, నిర్వహణ లోపాలపై పలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలపై వైద్యాధికారులను కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఏ.సీలు, రోగులకు ఉపయోగపడే లిఫ్ట్ లు, పనిచేయకపోవడం వంటి సమస్యలకు గల కారణాలపై వివరాలు అడిగారు. తక్షణమే సమస్యలకు పరిష్కారాలు చూపించాలని ఆదేశించారు. పలు ఘటనల్లో వైద్యులపై ఆసుపత్రి సిబ్బందిపై జరుగుతున్న దాడులను కూడా నియంత్రించాలని, అవసరమైతే భద్రత సిబ్బందిని మరింత పెంచుకోవాలని సూచించారు. అలాగే మహాప్రస్థానం వాహనాలను రాత్రి వేళలో కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరిన అధికారుల వినతులపై కేంద్రమంత్రి పెమ్మసాని గారు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలోఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, పిడుగురాళ్ల మాధవి, బోర్ల రామాంజనేయులు తెనాలి శ్రావణ్ కుమార్ తోపాటు ఆసుపత్రి అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.


## తుళ్లూరు సిఐ గా మాతంగి శ్రీనివాసరావు



**తుళ్లూరు మేజర్ న్యూస్:** తుళ్ళూరు సిఐగా మాతంగి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ తుళ్ళూరు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ పోలీస్ లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం

**తుళ్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జులై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మందికిగ్రామ,వార్డుసచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి 4 వేల 399.89 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర ఫంక్షన్ రీల సేవలను కూడా వినియోగించు కునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపిడిఓ,మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఫించన్లు పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు.సోమవారం ఉదయం 6గం.లకు పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 1వ తేదీన 90 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. ఫించన్లు పంపిణీకి సంబంధించి ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా విత్ డ్రా



చేసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.ఎక్కడైనా ఏ బ్యాంకైనా డబ్బును శనివారం రాత్రికి ఇవ్వలేకుంటే అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి ఉంచి సంబంధిత ఫించన్ మొత్తాన్ని ఇవ్వాలని బ్యాంకులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు.ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, యం.శివ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి. సత్యనారాయణ,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## పెనుమాకలో పెన్షన్ల పంపిణీ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డిఆర్‌ఓ పెద్ది రోజా లతో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ జులై 1 వ తేది ఉదయం 6 గంటలకు తాడేపల్లి మండలం పెనుమాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా పాల్గొననున్నారని , అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు , ప్రజలతో ముఖాముఖీ మాట్లాడతారన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , త్రాగునీరు అందుబాటులో వుంచాలని, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి గౌరవ ముఖ్యమంత్రి వర్యుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.శ్రీఖర్, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, సిపిఓ శేషశ్రీ, డిఈఓ శైలజ , డి ఎస్ ఓ కోమలి పద్మ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలిసిన

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరికి తలవంచాల్సిన అవసరం లేదని గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి కి నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు భరోసాని ఇచ్చారు.ఈ మేరకు ఐజిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు.రాష్ట్రంలో అత్యంత సమశ్యాత్మక ప్రాంతాల్లో నరసరావుపేట జిల్లా అగ్రస్థానంలో ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. జిల్లాలో ప్రజలకు జీవించే హక్కు కల్పించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు.గతంలో ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే దాడి,ఎదురిస్తే హత్య అనే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇక పై శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్కరిని ఉపేక్షించొద్దని విన్నవించారు. మనకు ప్రజలు ప్రజా సమస్యలు వారి సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పని చేయాలని సూచించారు.దాడులు చేయడం, హత్యలు చేయడం తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదు అన్నారు.చట్టపరంగా తప్పు చేసిన ఏ ఒక్కరు చట్టం నుంచి తప్పించుకోరు అనే పరిస్థితిని నియోజకవర్గంలో సృష్టించాలని కోరారు.ప్రజా సమస్యల పట్ల,రాజ్యాంగ పరిరక్షణ కోసం అనునిత్యం పోలీస్ సిబ్బందికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఐజికి హామీ ఇచ్చారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన కొమ్మాలపాటి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని శ్రీ సాయి ప్రియ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బ వెంకటేశ్వర్లను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం పరిమర్శించారు. అనంతరం అతని ధైర్యం చెప్పారు.

## శివరామయ్యకు ఘనంగా సన్మానం



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం పదవీ విరమణ చేయనున్న క్రోసూరు మండల ప్రజా పరిషత్ విస్తరణ అధికారి పి. శివరామయ్య దంపతులను సిబ్బంది, అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో క్రోసూరు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది మండల పరిషత్ అధ్యక్షులు పి.కోటయ్య పాల్గొన్నారు. జడ్పిటిసి జమీల గఫూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.కె.వి.రమణ, డిఎల్‌డిఓ వై.రాజగోపాల్, సత్తనపల్లి ఎంపీడీవో, ఎర్రగొండపాలెం ఎంపీడీవో పి.శివరామయ్యను సన్మానించారు. కోసూరు ఎస్సై, పూర్వపు గుంటూరు జిల్లా నుండి వివిధ అధికారులు పెద్దకూరపాడు, అచ్చంపేట అమరావతి కార్యాల యంలో నుండి పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఏపీవోలు వివిధ మండలాల నుండి అధికారులు, ధూళిపాళ్ళ గ్రామ ప్రజలు హాజరయ్యారు.





# ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దరమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ మునిసిపల్ కౌన్సిల్ హాల్లో చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు అందరూ పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిజేశారు. సమావేశంలో 29 అంశాలను కౌన్సిల్ ఆమోదిం చంది. అనంతరం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాడు టిడిపి హయంలో 161 కోట్ల నిధులను ప్రభుత్వం నుండి తీసుకురావడం జరిగింది అన్నారు.ఆతర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తాగునీటి పథకానికి 30% వాటా చెల్లించకపోవడం వలన తాగునీటి పథకాలు ఆచరణకు నోచుకోక ప్రజలు నేటికీ ఇబ్బంది పడుతున్నారన్నారు. తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించి శుద్ధమైన తాగునీటిని అందిస్తామని అన్నారు. పట్టణంలో కోట్లు విలువచేసే ఎన్ ఎస్ పి స్థలాన్ని నాడు తాము మునిసిపాలిటీ అభివృద్ధికై 22 ఎకరాలు అప్పగించడం జరిగిందని,ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి చేయకుండా అసత్య వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారన్నారు. తమపై ఎంతో నమ్మకంతో తిరిగి మూడోసారి ఎమ్మెల్యేగా చేసిన నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని,వినుకొండ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎన్ఎస్పి స్థలంలో అభివృద్ధి చేపట్టేందుకు నాడు టిడిపి ప్రభుత్వంలో తీసుకువచ్చిన 146 జీవో ప్రకారం, టీటీడీ కళ్యాణమండపం, స్టేడియం, లైబ్రరీ, షాపింగ్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణ అభివృద్ధిలో అధికారులు, కౌన్సిలర్లు, ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. వినుకొండ పుర ప్రజలకు మౌలిక వసతులు కల్పించుటలో మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వైసిపి పాలనలో వార్డుల్లో జరగవలసిన అభివృద్ధి పనులకు కేటాయించాల్సిన నిధులను కొందరు స్వార్ధపరుడు వారి సొంత ఆస్తుల వాలే ఉపయోగించారని,ప్రజా ధనం దుర్వినియోగం జరిగితే సహించేది లేదన్నారు.అన్నీ వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, పారిశుద్ధ్యం మెరుగపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు ప్రబలకుండా ప్రజారోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పట్టణంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. డంపింగ్ యార్డ్ నిమిత్తం స్థలాలు చూస్తే పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుందామని తెలిపారు. వార్డుల కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకువచ్చిన, విద్యుత్తు లోవోల్టేజీ, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా బొగ్గరం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని బొగ్గరం హైస్కూల్ నందు 60 వార్షికోత్సవం వేడుకలను శనివారం పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు హాజరై ఒకరినొకరు ఆప్యాయ ంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము పాఠశాలలో చదివే రోజుల్లో చేసిన అల్లరి గురించి చెప్పుకుని నవ్వుకున్నారు.పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలోఉన్న వారి గురించి తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థుల కమిటీగా (బాస్ )ఏర్పడి,దానిద్వారా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరైనారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులు ఎలాగైతే పాటుపడుతున్నారో అలాగే గ్రామ అభివృద్ధి కూడా పాటుపడాలని పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధిలో ప్రైవేటుగా చేయవలసిన పనులు ఏమైనా ఉంటే తమ వంతు సహాయం గా శివశక్తి ఫౌండేషన్ ద్వారా చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులు కూడా గ్రామానికి తమవంతు సహాయం చేయాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పూర్వ ఉపాధ్యాయులను,విద్యార్థులను ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులు కూడాజీవిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పోట్లూర్ హైమావతి, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇదేనా పాఠశాలల బలోపేతం?



**అదనపు తరగతి గదులకు నోచుకోని రెంటాల జిల్లా పరిషత్ పాఠశాల**
**వైసీపీ హయాంలో నిధులు విడుదలైన నిర్మాణాలు జరగలేదు...**

**రెంటచింతల మేజర్ న్యూస్ :** పాఠశాల నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు విడుదలైన నిర్మాణాలు జరగలేదు... అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. ఒకప్పుడు ఎంతో మంచి పేరున్న ఈ పాఠశాల ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించేస్తున్నారు. మండలంలోని రెంటాల గ్రామంలో. హైస్కూల్ విద్యార్థులకు తరగతి గదులు లేక గత ఐదు సంవత్సరాల నుంచి ఇబ్బందుల్ను పడుతున్నారు.. చెట్ల కిందనే పాఠ్యాంశాలు బోధిస్తున్నారు..గత ప్రభుత్వం తరగతి గదుల నిర్మాణం కోసం 90 లక్షల మంజూరు చేశారు.కానీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం మాత్రం జరగలేదు. నాడు-నేడు అని చెప్పి ఇలాగేనా పాఠశాలలను బలోపేతం చేసేది అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రధాన సమస్య అదనపు తరగతి గదులు లేకపోవడమే ఈ సమస్య తీరితే విద్యా ర్థుల సంఖ్య పెరుగుతుందనడంలో సందేహం లేదు. ఈక్రమంలో ఉపా ధ్యాయులు అదనపు గదుల



ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. అదే సమ యంలో 2019 సార్వత్రిక ఎన్నికలు మొదలు కావడంతో అదనపు భవనాల ప్రస్తావన ఆగిపోయింది. అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నాడునేడు పథకంలో భాగంగా పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు అందరూ నిజమే అనుకున్నారు. దీంతో పాఠశాల అదనపు భవనాల నిర్మాణం ఆటకెక్కింది. దీంతో గదులు చాలక వరండాలోనే బోధించాల్సి వచ్చింది. ఇది చూసిన తల్లిదండ్రులు తమ పిల్లలను వేరే పాఠశాలకు పంపించడం ప్రారంభించారు. అరకొర వసతితో ప్రస్తుతం విద్యాబోధన పాఠశాలను ఉన్న ఖాళీ స్థలం, చెట్ల కింద సాగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి.తక్షణమే జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు.స్థలము కేటాయించి నిధులు కేటాయించాలని.విద్యార్థులు వేడుకుంటున్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ సమస్యను తీర్చాలని పాఠశాల అదనపు భవనాలను నిర్మించాలని కోరుతున్నారు.

# ఒకటిన 6 గంటలకే ఫించన్లు పంపిణీ మొదలవ్వాలి

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో జూలై 1వ తేదీన ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఫించన్ల పంపిణీపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.సిఎస్ మాట్లాడుతూ జులై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మంది వివిధ ఫించన్ దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి 4 వేల 399.89 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర విభాగాల సిబ్బంది సేవలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు ఎంపిడిఓ,మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ మొదటి అత్యంత ప్రతిష్టా త్మకమైన కార్యక్రమం కావున ఫించన్లు పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లును ఆదేశించారు.జూలై 1వ తేదీన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గం.లకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వ్రాసిన లేఖను కూడా ఫించన్ దారులకు తప్పక అందించాలని సిఎస్



స్పష్టం చేశారు.జూలై 1వ తేదీన నూరు శాతం ఫించన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని మొదటి రోజే 95 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు.అలాగే ఫించన్ల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు 11 కేటగిరీలలో ఫించన్ దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెల ఫించన్ 4వేల రూ.లతో కలిపి పంపిణీ చేయాలని సిఎస్ ఆదేశించారు.ఫించన్లు పంపిణీకి సంబంధించి ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా విత్ డ్రా చేసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.ఎక్కడైనా ఏ బ్యాంకైనా డబ్బును శనివారం రాత్రికి ఇవ్వలేకుంటే అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి ఉంచి సంబంధిత ఫించన్ల సొమ్ము మొత్తాన్ని డ్రా చేసి ఇవ్వాలని బ్యాంకులకు స్పష్టం చేశారు.ఇందుకు

- **ఫించన్లు పంపిణీలో నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు**
- **మొదటి రోజే నూరు శాతం ఫించన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకోండి**
- **ఫించన్లు పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల తోపాటు ఇతర విభాగాల సిబ్బంది సేవలను వినియోగించుకోండి**
- **ఫించన్ మొత్తం తోపాటు సీఎం లేఖను కూడా ఫించన్ దారులకు అందించాలి**
- **సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్**

సంబంధించి సంబంధిత లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు(ఎల్డియం)వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్లు పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పధకం నూతన యాప్ ను పంపడం జరిగిందని దానిని అందరు పింఛన్ పంపిణీ అధికారులు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు.ఫించన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని చెప్పారు. ఈవీడియో సమావేశంలో గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ యం.శివ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి.సత్య నారాయణ,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# రామాచారి మాస్టారుని ఆదర్శంగా తీసుకోవాలి

## హెచ్ఎం హనుమంత్‌కుమార్



**వినుకొండ, మేజర్ న్యూస్**

విద్యార్థులు ఉపాధ్యాయులు సమాజం రామాచారి మాస్టారుని ఆదర్శంగా తీసుకొని సామాజిక బాధ్యతను క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ బి హెచ్ అండ్ జెడ్ పి హెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె హనుమంత్ కుమార్ అన్నారు.గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవి విరమణ చేయుచున్న వి సి హెచ్ రామాచారి పదవి విరమణ అభినందన సభను శనివారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై హేమంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు రామాచారి గురించి మాట్లాడుతూ ఎస్ టి యు ఏపీ నాయకునిగా,కార్యకర్తగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూనే ఉపాధ్యాయులు బాధ్యతలను గుర్తెరిగి పని చేసినప్పుడు సమాజపు మార్పు వైపు పనిచేస్తుందని నిరూపించారు అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగడ్డ పురోగతిలో వి సి హెచ్ రామాచారి కృషి ఎనలేనిది అని ఆయన బోధనకే పరిమితము కాకుండా పాఠశాల ప్రగతి పథంలో ప్రయాణించడానికి కృషి చేశారని ఆ సభలోని వక్తలు అన్నారు.అనంతరము వి సి హెచ్ రామాచారి ఈశ్వరమ్మ దంపతులకు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి నాగేశ్వరరావు, హరికృష్ణ, జి.రవికిరణ్ కుమార్, నాగరాజు, యేసు, మేరీ, ప్రసన్న, బిఏ సత్తార్ జి, నాగేశ్వరరావు,ఎం వి నాయక్, సుభాషిని, కరిముల్లా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా దీవెన కిట్లు అందజేసిన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి షేక్ జానీ

**వినుకొండ మేజర్ న్యూస్ మేజర్ న్యూస్:** స్థానిక నరసరావుపేట రోడ్డులోని నిర్మల బాలికల హైస్కూల్ నందు చంద్రన్న విద్యాదీవెన కిట్లను,స్కూల్ బ్యాగ్స్,పుస్తకాలు,షూస్ లను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి షేక్ జానీ చేతుల మీదుగా శనివారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకుని విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు యూత్ నాయకులు సంతోష్, గోల్కొండ జానీ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## డయేరియాపై అధికారులకు అవగాహన సదస్సు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో డయేరియా పై అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ డీ .ఈ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డయేరియా రాకుండా ముందస్తు జాగ్రత్తలు, డయారేయని నిర్మూలించడానికి అవలంబించాల్సిన పద్ధతులు గురించి డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి, డాక్టర్ ఎండీ ఆసియా, డాక్టర్ బాను ప్రకాశ్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన మండల స్థాయి అధికారులు ఏ శ్రీనివాసరావు, ఏ రాఘవేంద్రరావు, కే సాగర్, ప్రమీల, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవాల దాహం తీరుస్తూ గొర్రెల కాపరి మృత్యువాత



**విజయపురిసౌత్, మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం, పశు వేముల గ్రామానికి వెళ్ళు దారిలో గల నాగార్జునసాగర్ కుడి కాలువ లోని సూరమ్మ చెరువు నందు నిన్న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గడ్డం శ్రీనివాసరావు 40 సంవత్సరాలు తండ్రి వెంకటేశ్వర్లు యాదవ, కులం వన్నాయపాలెం గ్రామం, బెల్లంకొండ మండలం చెందినవారు అతను సూరమ్మ చెరువు నందు జీవాలను కడుగుతూ, జీవాలకు నీరు తాపుతూ జారి నీటిలో పడి మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు, చనిపోయిన వ్యక్తి 10నెలల క్రితం కొప్పునూరు గ్రామంలో తన అత్తగారి ఇంటి వద్ద ఉంటూ గన్నేబోయిన శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు, 37 సం, కులం.యాదవ,అను వ్యక్తి వద్ద నాలుగు నెలల నుండి జీవాలు మేపుటకు జీతానికి ఉంటున్నారని తెలియజేశారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, బంధువులు సంఘటన స్థలాన్ని చేరుకున్నారు విజయపురి సౌత్ ఎస్.ఐ పట్టాభి రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అతిసార పట్ల అప్రమత్తంగా ఉండండి: డాక్టర్ ఉదయభాను



**మాచర్ల, మేజర్ న్యూస్ :** అతి సార వ్యాధి (డయేరియా) పట్ల అప్రమత్తంగా ఉండాలని మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ ఉదయభాను అన్నారు.మాచర్ల పరిసర ప్రాంతాలనుండి కేసులు ఎక్కువగా వస్తున్నాయన్నాయని ఈ నెలలో 150 కేసులు వచ్చాయన్నారు. ప్రజలు పరిశుభ్రతను పాటించి అతిసార వ్యాధికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యక్తిగతంగా, ఇంటి పరిసరాలను ఇంటి శుభ్రతను పాటించాలని, ఎప్పటికప్పుడు చేతులు శుభ్రపరచుకోవాలని,కాచి చల్లార్చిన నీటిని ఎక్కువగా తీసుకోవాలని,జంకు ఫుడ్స్ కు దూరంగా ఉండాలన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు అతి సార వ్యాధికి గురి కాకుండా ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. అతిసార లక్షణాలైన వాంతులు, విరేచనాలు అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలన్నారు. అతి సార వ్యాధికి గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఉదయభాను పేర్కొన్నారు.

## వార్డులో సమస్యలు పరిష్కరించాలి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన శనివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు విచ్చేసి పాల్గొన్నారు.అనంతరం 23వ వార్డు కౌన్సిలర్ మార్కెట్ నన్నేసా తన వార్డులో గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పలు సమస్యలను ఎమ్మెల్యే మరియు ఛైర్మన్ దృష్టికి తెచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీవీ 23 వార్డులో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఛైర్మన్,కమిషనర్లను ఆదేశించారు.ఒక నెలలోపు ఈ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించారు. ఛైర్మన్ కమిషనర్లు స్పందిస్తూ తొలి తెగ దిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సమస్యలపై వెంటనే స్పందించినందుకుగాను కౌన్సిలర్ నన్నేసా ఎమ్మెల్యే, ఛైర్మన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్నాడు బస్టాండ్‌ను పునరుద్ధరించండి : సీపీఐ





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక పలనాడు బస్టాండ్ సందర్శించి బస్టాండ్ ను పునరుద్ధరించాలని అదేవిధంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న నాధుడే లేడని తక్షణమే పలనాడు బస్టాండ్ ని పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తక్షణమే బస్ స్టాండ్ ను పునరుద్ధరించి అక్కడ ఉన్నటువంటి చెత్తా చదరాన్ని తొలగించాలని చిట్టడివిలా వ్యర్థాలతో నిండి పోయిందని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు దానివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు నడి సెంటర్లో మురికి పంపగా తయారైందని అక్కడ ఉన్నటువంటి రైతు బజార్ ని బాగు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్కే చిన్న సైదా గోపి ఆనందు శీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం దోహదం

**జడ్పీటీసీ శివ యాదవ్**



**మాచవరం మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి మండల ప్రజా పరిషత్ కార్యాలయం దోహదం పడుతుందని జడ్పిటిసి జే శివ యాదవ్ అన్నారు. మాచవరం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ దారం అంబులమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూడాలన్నారు. జడ్పిటిసి జె . శివా యాదవ్ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి మురుగు నీరు మురికి కాలువలద్వారా బయటికి పంపించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆ ఉన్నాయి పలు అధికారులు ద్వారా తమ శాఖల ద్వారా జరుగు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరింప చేశారు. ఇటీవల గెలుపొందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు మండల సర్వసభ్య సమావేశం తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ భూములపై విచారణ చేపట్టాలి




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నియోజక వర్గ పరిధిలో జగనన్న కాలనీల కోసం కొనుగోలు చేసిన భూములలో, నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై, అక్రమాలపై సంబధిత అధికారులు సమగ్ర న్యాయ విచారణ జరిపి దానికి కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఇచ్చిన ఇసుక, ఇనుము,సిమెంట్ మరియు దీనికోసం పొలాన్ని సద్భావనతో ఇచ్చిన రైతు సోదరులకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల ఏర్పాటు కోసం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన భూముల్లో జరిగిన భారీ అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయని ,దాని బాధిత రైతులు కూడా ధైర్యం గా ఫిర్యాదు చేయటానికి ముందుకు వస్తున్నారని అన్నారు. రైతు సోదరులు కన్నా అనేక రెట్లు రాజకీయ నాయకులు లబ్ధిపొందారని,దీనిపై అన్ని దశల్లో జరిగిన అవినీతి , అక్రమాలపై విచారణ జరపాలి అని,బాధిత రైతు సోదరులకు వారి ద్వారా పొందిన అధిక సొమ్మును అదే రైతు సోదరులకు చెల్లించాలి అని దివ్వెల శ్రీనివాసరావు పేర్కొన్నారు.


# 17వ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి : కంభంపాటి అనిల్



**మాచర్ల, మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారం కోసం మాచర్ల టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ కంభంపాటి అనిల్ కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా శనివారం పట్టణంలోని 17వ వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజల అభ్యర్థన మేరకు మున్సిపల్ ఏఈ చంద్రశేఖర్, సచివాలయం సెక్రటరీ షకినా లను వెంటబెట్టుకొని వార్డు మొత్తం కలియతిరిగారు.ఈ పర్యటనలో 17వ వార్డులో ఉన్న ఏచూరి వారి వీధిలో మోటార్ రిపేర్,ఇమ్మడిశెట్టి వారి వీధిలో నీళ్ళ మోటార్ సమస్య,అలాగే సైసా బజారులో చేతి పంపు రిపేర్, వీధి లైట్ల సమస్య, కాలువలు సక్రమంగా తీయకపోవడంతో పొంగిపొర్లుతున్న మురుగునీరు, తద్వారా వస్తున్న దుర్వాసనల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు,సమస్యలు వారి దృష్టికి వచ్చాయి. ఈ సమస్యలపై సంబందిత అదికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పారిశుద్ధ్య సమస్యపై శానిటేషన్ సెక్రటరీ గౌతమితో మాట్లాడి ప్రతిరోజు కాలువలు శుభ్రం చేసే విధంగా సిబ్బందిని కేటాయించాలని వారికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.అంతే కాక పట్టణాభివృద్ధికి కూడా సహకరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి అనిల్ కుమార్, కొమెరా దుర్గారావు, బండ్ల శ్రీనివాస్, బీజేపీ టౌన్ అధ్యక్షులు క్రాంతి,చీదేళ్ళ ఆంజనేయులు, వీడేల గాలేశ్వర రావు,షరాబు అనిల్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాన్ని సందర్శించిన న్యాయమూర్తుల బృందం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రామకృష్ణపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల సత్తెనపల్లి సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు, ఇతర న్యాయమూర్తులు పరిశీలించారు. శనివారం జరిగిన ఆకస్మిక పరిశీలనలో గురుకుల కళాశాల పరిసరాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందించే రాత్రి భోజనాన్ని తిని స్వయంగా రుచి చూశారు. ఆయనతో పాటు సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తాహిద్ హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)మహమ్మద్ గౌస్ లు కూడా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను అడిగి వివరాలు





తెలుసుకున్నారు .భోజనం రోజూ ఎలా ఉంటుంది, ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శైలజ, సిబ్బంది ఉన్నారు.

## లోక్ అదాలత్ లో 122 కేసులు పరిష్కారం

### సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలో నాలుగు కోర్టుల పరిధిలో జూన్ 29న న్యాయ అవగాహన సదస్సు, జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నందు సీనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవ సాధికార సంస్థ చైర్మన్ వెంకట నాగ శ్రీనివాసరావు ఉచిత న్యాయ సేవల చట్టాలను గురించి, లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యత గురుంచి విశదీకరించారు.జాతీయ లోక్ అదాలత్ నందు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు 15 కేసులు, ఫస్ట్ అడిషనల్ జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 63 కేసులు, రెండవ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 39 కేసులు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ పరిధిలో 5 కేసులు, సత్తనపల్లి పరిధిలోని నాలుగు కోర్టులలో మొత్తం 122 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడినవి. పరిష్కారం క్రింద మొత్తం రూ. 73,72,706 లు కక్షిదారులకు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన న్యాయ మూర్తులు, న్యాయవాదులకు, పోలీసులు కక్షిదారులకు, బి.ఎస్.ఎన్.ల్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా ఉద్యోగ విరమణ మహోత్సవం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కంచర్ల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు దొంతు సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ మహోత్సవం కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ ఉద్యోగ విరమణ మహోత్సవం ప్రధానోపాధ్యాయులు ఏలిసా అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1986 లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రస్తుతం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా కొనసాగుతూ 38 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంనారన్నారు.



వినుకొండ మండలం పానకాల పాలెం, ఈపూరు మండలం కొండ్రముట్ల, శావల్యాపురం మండలం పిచ్చుకల పాలెం వంటి గ్రామాలలో విధులు నిర్వహిస్తూ, ఏనుగుపాలెం గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా కొనసాగుతూ పదవి విరమణ పొందుతున్నారన్నారు. ఎందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దిన దొంతు వెంకట సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ చేస్తుండటం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఆయన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేయుచున్న డివి సుబ్రహ్మణ్యంను పేరెంట్స్ కమిటీ చైర్మన్ రావులపల్లి కోటేశ్వర రావు ప్రధానోపాధ్యాయులు ఎలీషా, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదినేని వెంకటలక్ష్మి విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి

**వినుకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ బ్రాహ్మణ డెవలప్మెంట్ సొసైటీ,బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం లో ఉన్న బ్రాహ్మణ భవన్ లో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు103వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భువనగిరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ పెద్దలందరూ పివి నరసింహారావు రాజనీతిజ్ఞత, భాషా పాండిత్యం, పరిపాలన దక్షత లను కొనియాడి ఘనంగా పీవీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పివీ సురేష్ బాబు మాట్లాడుతూ పివి నరసింహారావు సరళీకృత ఆర్థిక విధానాలు భారత దేశాన్ని ప్రగతి పదంలో నడిపాయని తెలిపారు.ఇంకా నియోజక వర్గం లో బ్రాహ్మణ బంధువులంతా ఐక్యంగా ఉండాలని కోరారు.పేద బ్రాహ్మణుల కోసం నిర్మించుకుంటున్న బ్రాహ్మణ కళ్యాణ మండపం,అపరకర్మల భవనం నిర్మాణం లో ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆశీస్సులతో నేను,జీవి రమణ తో కలసి ప్రభుత్వ సహకారానికి పూర్తిగా కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు,యడవల్లి శ్రీనివాస శర్మ,అన్నప్రగడ వెంకటేశ్వరరావు, ధూళిపాళ



నాగేశ్వరరావు, అన్నప్రగడ సూర్యప్రకాశ రావు, శివాపురం నాగేశ్వర రావు, గాలి కృష్ణయ్య, పుట్టంరాజు నారాయణ రావు, రావులపాటి సుబ్రమణ్య శర్మ, మతుకుమల్లి వెంకటేశ్వర రావు, వెంకటేశ్వరరావు, శిష్టలా వెంకటేశ్వర శర్మ, మారెళ్ల సత్యనారాయణ, అక్కిరాజు సత్యనారాయణ, అయినాపురపు యోగి రామకృష్ణ,నారాయణం ఆనందాచార్యులు, వేలమూరి శేషసాయి శర్మ తదితరులుపాల్గొన్నారు.

## ఏపీ లా సెట్‌లో విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** లా సెట్ ఫలితాలలో విశ్వసాయి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఐఐటి, జేఈఈ మెయిన్స్,ఎంసెట్ ర్యాంకులు సాధించడమే కాకుండా ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు కూడా సీఎంఏ ఫౌండేషన్ అలాగే లా సెట్ లో వరుస విజయాలతో విజయ పరంపర కొనసాగిస్తున్నారు. ఇప్పుడు విడుదలైన లాసెట్ ఫలితాలలో విశ్వ సాయి జూనియర్ కళాశాల ఎంఈసి విద్యార్థిని వి ప్రవల్లిక ఏపీ లా సెట్ లో రాష్ట్రస్థాయిలో42 ర్యాంక్ సాధించి టౌన్ ఫస్ట్ గా నిలవడం జరిగింది.అలాగే మా కళాశాల సీఈసీ విద్యార్థిని కే శ్రావణి 797వ ర్యాంకు సాధించడం జరిగింది.ఈ ఫలితాలు తెలియచెప్పేందుకు మేము సంతోషిస్తున్నామని,మా కళాశాల ప్రతి సబ్జెక్టులోనూ టౌన్ ఫస్ట్ సాధించడమే కాకుండా కాంపిటేటివ్ పరీక్షల్లో కూడా రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలియపరుచుటకు మేము సంతోషిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీవల్లి అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులను అభినందిస్తూ ర్యాంకులు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీవల్లి పావని,అర్థమెటిక్ రీజనింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ కే రామారావు,ఎకనామిక్స్ అండ్ కామర్స్ ఫ్యాకల్టీ తాత దుర్గా సాయి ప్రసాద్,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దాచేపల్లి ప్రెస్ క్లబ్ నూతన ఎన్నిక





**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు శనివారం మార్కెట్ యార్డ్ లో ప్రెస్ క్లబ్ సమక్షంలో నిర్వహించారు . నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పరిమిబాబు ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పరిమి బాబు మాట్లాడుతూ, నాపై నమ్మకం తో నన్ను నియమించినందుకు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని , ప్రెస్ క్లబ్ తరపున ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ముందుండి పోరాటం చేస్తానని, పత్రికా విలువలను కాపాడతానని , అదేవిధంగా కమిటీ సభ్యులు అందరూ కూడా ఏ చిన్న సమస్య వచ్చినా మీ దృష్టికి తీసుకువచ్చి అందరి అభిప్రాయంతో ఒకే నిర్ణయం మీద కమిటీ నడిపిస్తామని తెలిపారు. అనంతరం శాలువాలు కప్పి అందరూ అభినందనలు తెలిపారు. అదేవిధంగా కమిటీలో మిగతా సభ్యులుగా గౌరవ అధ్యక్షుడిగా పెంటు సాహెబ్, ఉపాధ్యక్షులుగా అంబటి మల్లికార్జునరావు, చెట్టిపోగు రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మోమిన్ సైదా సాహెబ్, సహాయ కార్యదర్శులు జాలే విజయ్, గుండా మురళి, కోశాధికారిగా చెట్టి పోగు కాశి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వినుకొండ అజయ్ కుమార్, మాతంగి రాంబాబు, దుగ్గరాజు కృష్ణమూర్తి, అంబటి అంజి, కంభంపాటి సాంబ, జాల అశోక్, రెహమాన్, రమేష్, కొత్తపల్లి శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత అన్నారు. సత్తెనపల్లి డిప్యూటీ డిఈఓ (ఎఫ్ ఎసి), గుంటూరు రూరల్ మండలం ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న వీసం (వీరిశెట్టి) వెంకటేశ్వ రరావు పదవి విరమణ కార్యక్రమం గుం టూరు రెవెన్యూ కళ్యాణ మండపం లో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన పలువురు అతిథలు ఎంఈఓ వెంకటేశ్వరరావు విధి నిర్వహణ గురించి చక్కగా మాట్లాడారు. అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత తో ఆయన విధులు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఉన్నారని వివరించారు. ఆయన శేష జీవితం ఆయు: ఆరోగ్యాలతో ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వరరావు, ఎస్ ఎస్ ఏ ఏపీసి విజయలక్ష్మి, డిఇఓ కార్యాలయం ఆడిటర్ బాలకృష్ణ, కాపు జేఏసీ నాయకులు దాసరి రాము, ప్రైవేట్ కాన్వెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల రవీంద్ర, ఎంపీడీవో ఆదినారాయణ రావు, ఎంఈఓ లు జ్యోతి కిరణ్, నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు గారిని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ద్వారకా తిరుమల రావుని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడులోని పలు ముఖ్య మైన అంశాలపై డిజిపితో శ్రీకృష్ణదేవ రాయలు చర్చించారు. శ్రీకృష్ణ దేవరాయలు వెంట నరసరావుపేట నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త సయ్యద్ జిలాని, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.

# ఏపీ సీఆర్డీఏ ఉద్యోగుల సేవలు శ్లాఘనీయం



**తుళ్లూరు మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులను సేవలు చిరస్మరణీయ మని సంస్థ కమిషనర్ కాటంనేని భాస్కర్ కొనియాడారు. ఏపీ సీఆర్డీఏ ప్రణాళికా విభాగంలో ఆర్కిటె క్చరల్ డ్రాఫ్ట్‌మెన్గా పనిచేసిన సుడికొండ వెంకటేశ్వర్లు, లాస్ట్ గ్రేడ్ సర్వీస్ లో పనిచేసిన చల్లా తిరుపాల్ శనివారం పదవీ విరమణ చేశారు. వీరి అభినందన కార్యక్రమం ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శాలువా, పూలమాలలతో సత్కరించి సంస్థ వారు అందించిన సేవలను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను..

ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

కావాల్సిన సెంటర్లు..

గురజాల, పిడుగురాళ్ల ఇంచార్జ్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి టౌన్, నెకరికల్లు, ముప్పాళ్ళ, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట, చిలకలూరిపేట రూరల్, చిలకలూరిపేట క్రైమ్, నాదెండ్ల, యడ్లపాడు, నరసరవుపేట రూరల్, నరసరావుపేట క్రైం, నరసరావుపేట ఎడ్యుకేషన్, నరసరావుపేట మెడికల్

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి.. 9394423456


# హ్యాకథాన్ పోటీల్లో ఆర్.వి.ఆర్ & జె.సి. విద్యార్థుల ప్రతిభ

## జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** తమ కళాశాల విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాల ప్రదర్శనలకు లభించే పురస్కారాలతో కళాశాల కీర్తి జాతీయ స్థాయిలో దూసుకెళ్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటీలో ఐ ఈ ఈ ఈ సహకారంతో నిర్వహించిన జాతీయ స్థాయి "48 గంటల హ్యాకథాన్" పోటీల్లో ఐ ఓ టి డొమైన్ విభాగంలో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సిఈ బ్రాంచ్ లో 4 వ సంవత్సరం చదువుతున్న ఐ.ఘనశ్యామ్, ఎస్. ఆదిశయం బోస్, కె. నిఖిత, సి. హెచ్.ఇంద్రజ, నలుగురిరితో కూడిన విద్యార్థుల జట్టు రూపొందించిన "రిమోట్ హెల్త్ మానిటరింగ్" అనే పరికర నూతన ఆవిష్కరణ ప్రదర్శనకు జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి అవార్డును, నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ శనివారం బహుమతి అందుకున్న విద్యార్థులను అభినందించారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో నెలకొన్న పోటీ తత్వంలో నూతన ఆవిష్కరణలే దేశ ప్రగతికి కీలకంగా మారాయని, జాతీయస్థాయిలో జరిగే పలు నూతన ఆవిష్కరణల పోటీల్లో తమ కళాశాల అగ్రస్థానంలో నిలవడం ఆనందదాయకం అని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల నైపుణ్యాలకు అధ్యాపకులు మరుగైన శిక్షణ అందించడంతో



పాటుగా కళాశాల యాజమాన్యం పూర్తి తోట్పాటు అందిచడం ద్వారా జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పురస్కారాలు సాధించుకోగలుగుతున్నామని కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. వాయిస్ అస్సిస్టెంస్ కమాండ్ ద్వారా కూడా ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, అతి తక్కువ వ్యయంతో రూపొందించిన పరికరం, ప్రతిభకు నిదర్శనం అని కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల ఎమ్ సి ఏ విభాగాధిపతి కళాశాల ఇన్నోఫోర్జ్ : ఐడియేట్ అండ్ ప్రొటోటైప్ క్లబ్ కన్వీనర్ డా: కె కార్తీక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# హరి ప్రసాద్ సేవలు అమూల్యం: డీఏవో వెంకటేశ్వర్లు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మండల విస్తరణ అధికారిగా పోగుల హరిప్రసాద్ అందించిన సేవలు అమూల్యం అని జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు కొనియాడారు. గుంటూరు రూరల్ మండలం విస్తరణ అధికారిగా పనిచేస్తున్న హరిప్రసాద్ శనివారం పదవి విరమణ చేశారు. ఎన్జీవో కళ్యాణ మండపంలో ఆయనకు ఘన సత్కారం, వీడ్కోలు సభ జరిగింది. కార్యక్రమానికి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ... హరి ప్రసాద్ తన వృత్తిని ప్రేమిస్తూ.. నిత్యం రైతులతో మమేకమై వారికి సేవలు అందిస్తూ ఉంటారని చెప్పారు. అందువల్ల ఆయన రైతు పక్షపాతిగా చెప్పాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి కార్యక్రమానికి సమయపాలనతో హాజరవుతూ ఉంటారని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించి వాటిని వారికి అందేలా కృషి చేశారని పేర్కొన్నారు. మంచి మనిషిగా, మితభాషిగా, స్నేహశీలిగా హరిప్రసాద్ అధికారులకు, సిబ్బందికి, రైతులకు జీవితాంతం గుర్తుండిపోతారని వివరించారు. ఆయన శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం హరిప్రసాద్ దంపతులను పలువురు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు, పూల గుచ్చాలు అందజేశారు. ఏడిఏ లు సునీల్, శ్రీనివాసరావు, గోళాకారం శ్రీనివాసరావు, అన్నపూర్ణమ్మ, ఏవో సుబ్రహ్మణ్యం, విశ్రాంత డిఏస్పి మురళీకృష్ణ, ఏవో అసోసియేషన్ అధ్యక్షులు సునీల్, ప్రకృతి వ్యవసాయం డి.పి. ఏం రాజకుమారి, గుంటూరు జిల్లా ఏఈఓ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 1 న పెన్షన్ ల పంపిణీ పండుగలా జరగాలి



**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ గుంటూరు జిల్లా నేడి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు నగరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నసీర్ కార్యాలయంలో శనివారం టీడీపీ బీజేపీ, జనసేన పార్టీ నాయకులు వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు,అనుబంధ విభాగాలు,మహిళా నాయకురాళ్లు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జులై 1 న ఇంటింటికి వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, తూర్పు నియోజకవర్గంలో కూటమి నాయకులు కార్యకర్తలు పండగ వాతావరణాన్ని కల్పించాలన్నారు. నియోజకవర్గంలో 83 సచివాలయలు ఉన్నాయని, సుమారు 25,690 మందికి మన ఎన్డీఏ ప్రభుత్వం పెన్షన్ అందజేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా మన ఎన్డీఏ ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా పెన్షన్ ను రూ.4 వేలకు పెంచటంతో పాటు పాత బకాయిలు మొత్తం కలసి రూ.7. వేలు జులై 1 వ తారీఖున అందజేసే కార్యక్రమం సచివాలయం సిబ్బంది ద్వారా జరుగుతుందని, పెన్షన్ పంపిణి కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మీరంతా భాగస్వములు అవ్వాలని పిలుపు నిచ్చారు. 100 శాతం అందరికి పెన్షన్ అందించే విధంగా నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ప్రణాళిక రూపొందించామన్నారు.

# సాయి చందు బహుజన సేవలు ఎనలేనివి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం స్థానిక లాడ్జ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత బహుజన ప్రజా సంఘా లు భీమ్ సేన సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం ఆధ్వర్యంలో సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఎంతో చిన్న వయసులో బహుజనుల బాధలను పాటగా మార్చి మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కరిజాన్ని ముందుకు తీసుకు వెళ్లిన యువ గాయకుడు సాయి చంద్ అని కొనియాడారు. తిప్ప బత్తిన గోవిందు, డేవిడ్ విలియమ్స్, సముద్రాల కోటేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా " నేటిదినపత్రిక సూర్య "కుటుంబ సభ్యులు..

| | |
|---|---|
| మాచర్ల ఆర్.సి ఇంచార్జ్ శేషు | వినుకొండ రూరల్ గురవయ్య |
| మాచర్ల రూరల్ విజయ్ | శావల్యాపురం రఫూఫ్ |
| కారంపూడి జాని భాష | ఈపూరు చైతన్య |
| కారంపూడి రూరల్ ప్రసాద్ | నూజెండ్ల లక్ష్మణ్ |
| వెల్దుర్తి మోహనరావు | బొల్లాపల్లి వెంకట్ రెడ్డి |
| రెంటచింతల వెంకట్ | సత్తెనపల్లి ఆర్.సి ఇంచార్జ్ పూర్ణ |
| దుర్గి చందు | సత్తెనపల్లి రూరల్ ఏలీయా |
| విజయపూరిసౌత్ లక్ష్మి నారాయణ | రాజుపాలెం సాంబశివరావు |
| దాచేపల్లి రూరల్ వినయ్ | పెదకూరపాడు అనిల్ |
| మాచవరం కోటేశ్వరరావు | క్రోసూరు రమేష్ |
| పిడుగురాళ్ల టౌన్ రాజ్ కుమార్ | చిలకలూరిపేట టౌన్ రంజిత్ |
| వినుకొండ ఆర్.సి ఇంచార్జ్ సత్యన్నారాయణ | నరసరావుపేట ఆర్.సి ఇంచార్జ్ కన్నల్ |
| | నరసరావుపేట టౌన్ శ్రీను |

# స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు నడుంబిగిద్దాం

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి నగరంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, నగర పాలక సంస్థ ఆదాయ వ్యయాలపై సమీక్షించారు. నగరంలో ఇంటింటికి, చెత్త సేకరణ గురించి కలెక్టర్ ఆరా తీశారు. వాహనాల ద్వారా చెత్త సేకరణ రెగ్యులర్‌గా జరగాలన్నారు. శానిటేషన్ సిబ్బంది డివిజన్ల వారీగా ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను వసూళ్లు సంబంధించి పెద్ద మొత్తంలో బకాయిలు పడిన వారి నుండి వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులను ఆదేశించారు.

**కోనేరు సెంటర్‌లో శానిటేషన్ పరిస్థితి పరిశీలించిన కలెక్టర్**

కలెక్టర్ స్థానిక కోనేరు సెంటర్ సందర్శించి డస్ట్ బిన్ వద్ద పరిస్థితి పరిశీలించారు. పండ్ల వర్తక వ్యాపారులతో మాట్లాడి, నగర పౌరులను కలిసి శానిటేషన్, చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్తకులు, షాపులు మూసే సమయంలో వారి నుండి వెంటనే చెత్త సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. చెత్త రోడ్లపై లేకుండా చూడాలని అన్నారు. పగలు, రాత్రుళ్ళు నగరంలో రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటున్నదని కొంతమంది పౌరులు కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కోనేరు సెంటర్లో తానే స్వయంగా మైక్ లో మాట్లాడుతూ స్వచ్ఛ సుందర నగరంగా మచిలీపట్నం నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఇంటి పరిసరాల పరిశుభ్రతతో పాటు నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడవలసిన బాధ్యత ప్రజలదేనన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పౌరులు సహకరించాలని సూచించారు. నగరంలో శానిటేషన్ పరిస్థితి మెరుగుపరిచేందుకు డివిజన్లలో దఫ దఫాలుగా స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు. ఎక్కువగా చెత్త పోగయ్యే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు డస్ట్ బిన్స్ తొలగించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కాపలా ఉంచాలని కమిషనర్ ను ఆదేశించారు. వాహనాల ద్వారా చెత్త సేకరించే విధానం సంపూర్ణంగా అమలు చేసి, డస్ట్ బిన్ ఫ్రీ నగరంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భూ యజమానులతో సమిష్టిగా ఆలోచన చేసి, రెవెన్యూ అధికారుల సహకారం తీసుకుని వెంటనే కౌలు కార్డు తీసుకుని వ్యవసాయం చేస్తే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందవచ్చని భారతీయ జనతా పార్టీ కౌలు రైతుల రాష్ట్ర కన్వీనర్ జి.వి నగరాయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని పులిగడ్డ లంకలో కౌలు రైతులతో నగరాయులు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. రైతు బంధు పథకం, అగ్రవర్ణ కౌలు రైతులకు అందించడానికి ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని, మరెన్నో పథకాల ద్వారా లబ్ధి పొందడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రభుత్వ సహాయం పొందడం ద్వారా నష్టాలు లేకుండా బయటపడతామని అందరూ కౌలు కార్డు పొందడానికి ప్రయత్నం చేయాలని కార్డు విలువ కేవలం 11 నెలలు మాత్రమేనని గ్రహించాలని నగరాయులు అన్నారు. కౌలు కార్డు లేని కౌలు వ్యవసాయం వ్యసన భరితమైన జూదం లాంటిదని కౌలు రైతులే అందరికి ఆహార ఉత్పత్తులు అందిస్తారని ప్రభుత్వ యంత్రాంగాలు కూడా సహకరించాలని కోరారు.

# అభివృద్ధి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రతి వ్యక్తి ప్రగతి ఆశయంగా, ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు, రాష్ట్ర గనులు మైనింగ్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందికి పైగా ప్రజలు మంత్రికి వినతి పత్రాలు అందించారు. ఇకనుండి ప్రతి శనివారం బందరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపారు. శనివారం టీడీపీ పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా దర్బారు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బారు చిత్తశుద్ధితో లక్ష్య సాధనకై, ప్రజా సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళగిరిలో ప్రజా దర్బారు ఏర్పాటు చేశారని ఆ స్ఫూర్తితో నగరంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద జులై 1 ఉదయం 6 గంటల నుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన బిజెపి, నాయకులు ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటారని అన్నారు. 2024 ఏప్రిల్ నెల నుండి పెంచిన వెయ్యి రూపాయలు పెన్షన్ తో కలిపి జూలై నెలలో 7000 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే వికలాంగుల పెన్షన్ కూడా పెంపుదల చేయడం జరిగిందని వారికి కూడా ఆ ప్రకారం చెల్లిస్తామని అన్నారు. పెన్షన్ కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని, వారికి పెన్షన్ అందేలాగా చూస్తామని, బోగస్ పెన్షన్లను రద్దు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రి అన్నారు. 200 ఉన్న పెన్షన్ 2000 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుదేనని, జగన్ ప్రభుత్వ హయాంలో 3000 రూపాయలు పెన్షన్ చేసిన, ఈ ఐదు సంవత్సరాలు లో విడతల వారీగా పెంపుదల చేయడం జరిగింది తప్ప, ఒకేసారి మూడు వేల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. నగరాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, రోడ్లు, పారిశుధ్యం, లైటింగ్ వ్యవస్థ పటిష్ట పరుస్తామని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని, కూటమి ప్రభుత్వ పాలన నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ఉంటుందని, నిరంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామని, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో బందర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, కుంచే నాని,పిప్పళ్ల కాంతారావు, లంకె నారాయణ ప్రసాద్, యువరాజు, అన్నం ఆనంద్, లంకి శెట్టి నీరజ, పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దహన సంస్కారాల నిమిత్తం రూ.5000లు అందజేత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు ముదిరాజు పాలానికి చెందిన బందారు ఆంజనేయులు అనే వ్యక్తి మృతి చెందాడు. దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుటుంబానికి మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ 5,000 రూపాయలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ప్రత్తిపాటి స్వామి, ప్రత్తిపాటి శ్రీనివాస రావు, పేరుమోను సూరిబాబు, తదితర ముదిరాజ్ పాలానికి చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## ఈవీఎంల జిల్లా గోదామును పరిశీలించిన రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలిసి కలెక్టరేట్లోని ఈవీఎంల జిల్లా గోదామును పరిశీలించారు. ఈవీఎం జిల్లా గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో షట్టర్కు ఉన్న తాళాలు తెరచి గోదాము లోపల ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వారు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి అందులో వారు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, ఈవీఎంల నోడల్ అధికారి నిత్యానందం, ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, భారత జాతీయ కాంగ్రెస్, సిపిఐ, బిజెపి, టీడీపీ, జనసేన, సిపిఎం, బీఎస్పీ ప్రతినిధులు కొడాలి శర్మ, పి.వెం కట గజేంద్రరావు, ఎల్ వెంకటేశ్వ రరావు, బి.వెంకన్న బాబు, బి.సుబ్రహ్మణ్యం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగుల అందజేత



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులను అందించిన కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం లోనే ఒక లక్ష్యం ఏర్పార్చుకుని దాన్ని సాధించే విధంగా కష్టపడి చదవాలన్నారు. పిల్లల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులున్న తన దృష్టి కి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు చీటికినేటి అయ్యప్ప, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, పాము, ఇవన సత్యనారాయణ, వీర చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ధర్మారావుని పుష్పగుచ్ఛం అందజేసిన రంగా అభిమానులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నం నియోజక వర్గం బందరు మండలం వాడపాలెం గ్రామానికి చెందిన వంగవీటి మోహన రంగా అభిమానులు, గ్రామస్తులు, కలిసి రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. వాడపాలెం గ్రామంలో "రాధా రంగా మిత్రమండలి"నూతన కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ జులై 4న రంగా జయంతి సందర్భంగా చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం బుల్లెట్ ధర్మారావు ని దుశాల్వాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రజిని కుమార్, శ్రీనివాసరావు, సాయిబాబు, వెంకటేశ్వరరావు, వెంకట సుబ్బారావు, శివగంగాధర్ రావు, నాగబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, వెంకట్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## 51వ వారం కొనసాగిన అన్నసంతర్పణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 51 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 51 వ శనివారం కమతం అశ్విని పేరు మీద వారి తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, మద్దెల అజయ్ కుమార్, కొప్పనాతి సాయి బాబు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావులతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

## సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఐవిఎం స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులుగా మండలి బుద్ధప్రసాద్ కూటమి బలపరచిన జనసేన అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డా॥ వేములపల్లి సురేష్, రోజా దంపతులు మర్యాదపూర్వకంగా మండలి నివాసంలో కలిసారు. నియోజకవర్గం నుండి 4వ సారి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా పూలబొకేలతో మండలి బుద్ధప్రసాద్, యువనాయకులు మండలి వెంకట్రామ్‌లను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఐవిఎం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా దశాబ్దాలుగా పేద విద్యార్థులకు విద్యాభ్యాసం అందిస్తున్న వేములపల్లి సురేష్ దంపతుల సేవలను బుద్ధప్రసాద్ అభినందించారు. కోవిడ్ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్ పోలీస్, రెవెన్యూ, పంచాయితీ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రమం తప్పకుండా మాస్క్‌లు, శానిటైజర్లు, ఫేస్ షీల్డ్స్ అందించడంతో పాటు వేలాదిమంది నిరుపేద ఎస్.సి, ఎస్.టి లకు నిత్యవసర సరుకులు, బియ్యం అందించిన సురేష్ దంపతులకు మండలి బుద్ధప్రసాద్ అభినందించారు.

## టీడీపీ నేతకు ఎమ్మెల్యే పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయితీ సివారు లంకమ్మమాన్యంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేత గుగ్గిళం శ్యామ్ కుమార్‌ను ఎం.ఎల్.ఎ బుద్ధప్రసాద్ శనివారం పరామర్శించారు. ఇటీవల శ్యామ్ తొంటికి ఆపరేషన్ చేయించుకోగా విషయం తెలుసుకున్న మండలి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. శ్యామ్ త్వరగా కోలుకోవాలని మండలి ఆకాంక్షించారు. ఆయన వెంట జనసేన, టీడీపీ, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

### జూలై 5 న గాంధీక్షేత్రంలో జాబ్ మేళా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యువతకు విస్తృత అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చెప్పారు. శనివారం ఉదయం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్, మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువత కోసం జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాబ్ మేళా ఏర్పాటుపై సమగ్రంగా చర్చించుకున్న అనంతరం వెంకట్రామ్ మీడియాతో మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేకుండా చదువుకున్న యువత ఖాళీగా ఉన్నారని, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా నిరుద్యోగ యువత కనిపిస్తున్నారన్నారు. గత ఎం.ఎల్.ఎ యువత గురించి ఏ విధమైన ఆలోచన చేయకపోవడంతో యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నూతన ప్రభుత్వంలో యువత భవిష్యత్తు మారాలి, వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డిఎస్‌సి ప్రకటించడంతో పాటు మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎం.ఎల్.ఎ బుద్ధప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలో యువతకు తమ వంతు సహకారంగా ప్రత్యేక వెబ్ సైట్ నిర్మించి జాబ్‌మేళా నిర్వహించాలనే ఆలోచనలో తాను ఉన్న నేపథ్యంలో అంజనా ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. జూలై 5 వ తేది అవనిగడ్డ గాంధీక్షేత్రంలో జాబ్ మేళా నిర్వహించి 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రి, బి.టెక్ చదువుకున్న విద్యార్థులకు టాటా కమ్యూనికేషన్ తదితర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ మాట్లాడుతూ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ జాబ్ మేళా చేపట్టినట్లు చెప్పారు. త్వరలో సమగ్ర వివరాలు కరపత్రం రూపంలో విడుదల చేస్తామన్నారు. జాబ్‌మేళా నిర్వాహణకు అడిగిన వెంటనే సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థ ద్వారా 20 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించినట్లు నవీన్ అన్నారు. జూలై 5వ తేదీ గాంధీక్షేత్రంలో మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో వెంకట్రామ్ పర్యవేక్షణలో అంజనాస్ ఫౌండేషన్ నిర్వాహణలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు,జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకటనాథ్, బచ్చు శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఈ విద్యాసంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 100 శాతం సాధించడానికి చేపట్టవలసిన ప్రణాళికలు డిఇఓ జిల్లా విద్యాశాఖాధికారిణి తహేరా సుల్తాన్ వివరించారు. నియోజకవర్గ స్థాయి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా నేను బడికి పోతా విద్యా ప్రవేశ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన రహదారులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఇఓ ప్రారంభించారు. ఏపిసి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎం.ఇ.ఓలు, ఎ.ఇ.ఓ 2లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొని ప్రతి ఒక్కరూ చదువుకోవాలి... అభివృద్ధి చెందాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిఇఓ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాల డిఐఇఓ ప్రిన్సిపాల్, ఎం.ఇ.ఓ1,2 లు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయ లతో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంచుకునేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలు అనుసరించవలసిన విధానాల గురించి సలహాలు, సూచనలు తెలిపారు. గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగినా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులను అభినందించారు. గత సంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణత వివరాలు తెలుసుకుని ఈ విద్యాసంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణత 100 శాతం సాధించేందుకు ప్రణాళికలను తెలియచేశారు.

# మండలి చొరవతో తాగు నీటి సమస్యకు చెక్





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండలి చొరవతో లంకమ్మమాన్యంలో తాగు నీటి సమస్య రెండు రోజులలో పరిష్కారం కానుంది. ప్రధాన కాలనీలలో ఒకటైన లంకమ్మమాన్యం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు మండలి బుద్ధప్రసాద్ చొరవతో శనివారం పరిష్కారం లభించింది. లంకమ్మమాన్యం, రాజశేఖరపురం కాలనీలలో బోర్ల ద్వారా పంచాయితీ తాగునీరు సరఫరా చేస్తుండగా బోర్లు పూర్తిగా పాడైపోవడంతో గత కొన్ని నెలలుగా తాగు నీటి సమస్య ఏర్పడింది. విషయాన్ని స్థానికులు బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను వెంట పెట్టుకుని రెండు కాలనీలలో కలియతిరిగి, కొత్త బోర్లకు అంచనాలు వేయించి పంచాయితీ ద్వారా బోర్లు వేయించారు. కొత్త బోర్ల ద్వారా వచ్చే నీటి నాణ్యతను మండలి స్వయంగా పరిశీలించారు. రెండు రోజులలో కొత్తగా వేసిన బోర్లకు ఫ్లాట్ ఫారం కట్టి మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని అధికారులు బుద్ధప్రసాద్‌కు తెలిపారు. బుద్ధప్రసాద్ 5వ వార్డులోని మంచినీటి ట్యాంక్‌లు వాటి పరిసరాలను కూడా పరిశీలించారు. లంకమ్మమాన్యం వాసులు చెప్పిన వెంటనే పరిష్కారానికి కృషి చేసిన మండలి బుద్ధప్రసాద్‌కు ఆ కాలనీల వాసులు కృతజ్ఞతలు తెలిపారు. మండలి వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్ డిఇ సత్యనారాయణ, ఎఇ జగత్, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 1న సజావుగా పింఛన్లు పంపిణీ చేయుటకు సంసిద్ధం కావాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వచ్చే జులై 1వ తేదీన లబ్ధిదారులందరికీ సజావుగా పింఛన్లు పంపిణీ చేయుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల తో జులై ఒకటో తేదీన పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,42,321 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. గతంలో 72.50 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పెంచిన పింఛను మొత్తం ప్రకారం 162.42కోట్ల రూపాయలు పంపిణీ చేయవలసి ఉందన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాలు నూటికి నూరు శాతం నగదును బ్యాంకుల నుండి తీసుకొని జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ వారు పంపిణీ చేయవలసిన పింఛనుకు సంబంధించి రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ఆ ప్రకారంగా జులై 1న పింఛను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలన్నారు. శనివారం సాయంత్రం లోగా సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా పింఛను లబ్ధిదారుల ఇల్లు సందర్శించాలన్నారు. పింఛనుకు సంబంధించిన నగదు మొత్తాన్ని సంబంధిత ఉద్యోగులకు ఆదివారం పంపిణీ చేయాలన్నారు. పింఛను పంపిణీ ధ్రువీకరణ పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. డి ఆర్ డి ఏ వారు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖను ముద్రించి సంబంధిత మండలాలు, మున్సిపాలిటీలకు ఈనెల 30వ తేదీలోగా పంపిణీ చేయాలన్నారు. కొత్త వర్షన్ మొబైల్ యాప్ శనివారం సాయంత్రం ప్రభుత్వం విడుదల చేస్తుందని, ఆ లింకులు అందరికీ పంపించాలన్నారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి బయోమెట్రిక్ పరికరాలను సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి వారి లాగిన్ లో ఉన్న పింఛన్లు అన్ని పూర్తిగా పంపిణీ చేయాలన్నారు. పింఛన్లతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖను కూడా పింఛన్దారులకు అందజేయాలన్నారు. అన్ని ఎంపీడీవోలు మునిసిపల్ కార్యాలయాలతో పాటు జిల్లా కేంద్రంలో కూడా ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పింఛను పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. పింఛన్ల పంపిణీ పురోగతి సరిగా లేని సచివాలయాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వచ్చే జులై 1వ తేదీన పింఛన్లు పంపిణీ కోసం తెల్లవారుజామున 4 గంటలకు అందరికీ వేకప్ కాల్స్ పంపించాలన్నారు. ఉదయం 6 గంటల నుండి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగేశ్వర్ నాయక్, మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# వర్సిటీ అభివృద్ధికి అలుపెరుగని కృషి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఉపకులపతిగా తాను పదవీ బాధ్యతలు తీసుకున్న నాటినుండి కృష్ణా విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం అలుపెరగకుండా పనిచేశానని కెయు ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి వెల్లడించారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయ సెనేట్ హాలులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదకొండున్నర నెలల పదవీ కాలంలో ప్రధాన గేట్ (ఆర్చ్) నిర్మాణం, విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్). నిర్మాణం, సర్వహంగులతో ఆహారశాల (క్యాంటీన్), సకల సౌకర్యాలతో ఫార్మసీ కళాశాల నిర్మాణం చేపట్టడం జరిగింది అని చెప్పారు. బాలికల వసతి గృహం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని, క్రీడాప్రాంగనం నిర్మాణానికి కేంద్ర క్రీడల శాఖ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రముఖ సంస్థలు ద్వారా ప్రాంగణ ఎంపికలు నిర్వహించి రెండు వందల ఎబై మందికి ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందన్నారు. సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం తో ఎంఒయూ చేసుకుని ఐదుగురు విద్యార్థులను ఉన్నత చదువులు నిమిత్తం అమెరికాకు పంపేందుకు చర్యలు తీసుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం ద్వారా సేవా కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది అని చెప్పారు. విశ్వవిద్యాలయ సిబ్బంది సహాయ, సహకారాలు వల్లే ఇన్ని కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది అని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాల తీరును చూపించారు. నిబంధనలకు అనుగుణంగా కమిటీ లు ఏర్పాటు చేసి అవినీతికి తావులేకుండా వాటి పర్యవేక్షణలో కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది అన్నారు. విశ్వవిద్యాలయంలో రాజకీయపార్టీ లకు, సిఫార్సులకు అవకాశం ఇవ్వకుండా పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, నూజివీడు పిజి స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన లావణ్య లత, పలు విభాగాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉపాధి కల్పన శాఖ, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు శనివారం నాడు మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజ్‌లో మెగా జాబ్ మేళ నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి. విక్టర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని



యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ టి.పృధ్వీ రాజ్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో తమ కళాశాలలో ఇటువంటి జాబ్ మేళాను నిర్వహించినందుకు గాను ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ఇటువంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎఫ్ట్రానిక్స్, హెటిరో లాబ్స్, పేటియమ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎన్ సి ఎల్ ఇండస్ట్రీస్, యాక్ట్ ఫైబర్ నెట్, డిక్సన్, యల్ & టి లిమిటెడ్, కాస - కియా మోటార్స్, మాక్రో హెచ్ ఆర్ ఇండియా, డామినీర్ ఇంటీరియర్స్, ఏజోన్ సెక్యూరిటీ సోల్యూషన్స్, బి.జెడ్ ఫైనాన్సర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 16 కంపెనీలలో గల పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా 409 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 70 ఎంపికయ్యారని, వారికి ఆఫర్ లెటర్స్ కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్ - కళాశాల ప్రిన్సిపాల్, విక్టర్ బాబు - ఉపాధి కల్పన శాఖ అధికారి, శ్రీనివాసరావు - నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, పృధ్వీరాజ్ - కళాశాల డైరెక్టర్, బి.ఏ. స్వామి - కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, జయరాజు - యంగ్ ప్రొఫెషనల్, ఎన్.సి.యస్, తుర్లపాటి మధు - నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నియామకాధికారి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి అడుగులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చొరవతో నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. అవనిగడ్డలో ఆలయ నిర్మాణానికి సరైన స్థలం లేకపోవడంతో ఆలయం నిర్మించుకోవాలన్న ఆర్యవైశ్యుల కోరిక కలగానే మిగిలిపోతూ వస్తుంది. ఈ విషయాన్ని ఆర్యవైశ్య సంఘ నేత ఘంటశాల రాజమోహన్ రావు (కన్నయ్య), ఇతర పెద్దలు బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకుళ్ళి గుర్రపు చెరువు దగ్గర ఖాళీ గా ఉన్న స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. వెంటనే శనివారం పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావుతో కలిసి బుద్ధప్రసాద్ స్థలాన్ని పరిశీలించి ఆర్యవైశ్యుల అభ్యర్ధనను పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. దీనిపై పంచాయితీ ద్వారా సానుకూల నిర్ణయం తీసుకుంటామని కార్యదర్శి హామీ ఇచ్చారు. సుమారు 4 సెంట్ల స్థలంలో ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆర్యవైశ్య ప్రముఖుడు తెలుగుదేశం నేత ఘంటశాల రాజమోహన్‌రావు చెప్పారు. అవనిగడ్డలో ఆర్యవైశ్యులు ఎన్నో ఏళ్ళగా కోరుకుంటున్న ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన బుద్ధప్రసాద్‌కు ఆర్యవైశ్య సంఘం తరుపున పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాన సేవా కార్యక్రమానికి స్థల కేటాయింపు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శ్రీ షిరిడి సాయి అన్నదాన సేవా కార్యక్రమ నిర్వాహణ కోసం 3 వ వార్డులోని గుర్రపు చెరువు వద్ద నిర్దేశించిన 2 సెంట్ల పంచాయితీ స్థలాన్ని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ శనివారం పరిశీలించారు. ఎంతో మంది నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, సాధువులకు, అనాధలకు ప్రతి రోజూ భోజనం తయారుచేసి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు చిట్టా ప్రసాద్ అద్దె స్థలంలో వంటలు చేసి ప్యాకింగ్ చేయాల్సి రావడం గమనించిన మండలి బుద్ధప్రసాద్ సూచనలతో 2019 లో 2 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. అక్కడ నిర్మించిన షెడ్‌ను గత ప్రభుత్వంలో కూలగొట్టగా మళ్ళీ అద్దె భవనంలోనే భోజనాలు తయారుచేసి అన్నదానం చేస్తున్నారు. నలుగురు భోజనం పెట్టే మంచి కార్యక్రమానికి అడ్డంకులు పెట్టడం సరికాదని బుద్ధప్రసాద్ స్పష్టం చేయగా వెంటనే చిట్టా ప్రసాద్‌కు నిర్దేశించిన స్థలంలో షెడు నిర్మించుకునే ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

## డీఎస్ మృతికి బుద్ధప్రసాద్ సంతాపం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, మాజీ పి.సి.సి అధ్యక్షులు డి శ్రీనివాస్ మరణవార్త నన్ను ఎంతో బాధించిందని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. వారితో నాది ఆత్మీయానుబంధం. రాజకీయాల్లో నాకు వెన్నుదన్నుగా నిలిచారని కృష్ణాజిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా డి.ఎస్ జిల్లా అభివృద్ధికి దోహదపడ్డారని వారి మరణంతో ఒక హితైషిని కోల్పోయానని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతునిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు శనివారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చట్టాలు పట్ల అవగాహన ఉండాలి



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్ :** చట్టాలు పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి. లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ నందిగామలో జరిగింది. నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపుల్ జూనియర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జడ్జి లు మా మాట్లాడుతూ లోక్ అదాలత్ వల్ల ప్రశాంత వాతావరణంలో ఇరు వర్గాల వారు రాజీ చేసుకుంటే సమయం, ఖర్చులు ఆదా అవుతుందన్నారు. ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని జడ్జీలు పేర్కొన్నారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, జాయింట్ సెక్రెటరి ఎక్కిరాల హనుమంతరావు, జిల్లా కోర్టు గవర్నమెంట్ లీడర్ దర్శి అర్జున్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం నారాయణరావు, బండి మల్లికార్జున రావు, మాజీ ఎజిపి బొందలపాటి రామకృష్ణ, షేక్ సైదా, కొమ్మినేని మోశేశ్వరరావు, మండల న్యాయ సేవాధికారి సంస్థ క్లర్క్ శివాని తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్:** సహాయం చేద్దామని వెళ్లి తండ్రి కొడుకులు మృతి చెందారు. మండలంలోని ఐతవరం గ్రామంలో సుమారుగా రాత్రి ఒంటి గంట సమయంలో ఐతవరం గ్రామం వద్ద పెద్ద శబ్దం రావటంతో ఇంట్లో నిద్రిస్తున్నటువంటి తండ్రి కొడుకులు రోడ్డు మీదకు వచ్చి ఏం జరిగిందని చూస్తున్న సమయంలో యాక్సిడెంట్ జరిగిందని గమనించారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తి కంచికచర్ల మండలం కీసర గ్రామంలో ఉన్నటువంటి టోల్ ప్లాజా పెట్రోలింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించే సంకు రామరాజు లారీ రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన ప్లాజాకి సమాచారం తెలిపేందుకు లారీ ముందు నుంచొని టోల్ ప్లాజా కి ఫోన్ చేస్తున్న సమయంలో యాక్సిడెంట్ అయినా లారీని వెనకనుంచి లారీ ఢీ కొట్టింది. అదే సమయంలో లారీగా ఎదురుగా ఉన్న తండ్రి కొడుకులు మీద నుంచి లారీ వెళ్ళింది. స్పాట్లోనే సంకు రామరాజు(38), తండ్రి సంకు మాధవరావు(55) మృతి చెందారు.

## టీడీపీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సౌమ్య పరామర్శ



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్:** మండలంలోని ఐతవరం గ్రామ టీడీపీ క్రియాశీల కార్యకర్తలు సంకు రామరాజు, సంకు మాధవరావుల కుటుంబ సభ్యులను నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యె తంగిరాల సౌమ్య పరామర్శించారు. శుక్రవారం రాత్రి ఐతవరం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామరాజు, మాధవరావుల భౌతికకాయలను నందిగామ మార్చురీలో సందర్శించి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి, మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## హోటల్ ఈట్ ప్యాలెస్ ప్రారంభం



**గన్నవరం, జూన్ 29, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, కేసరపల్లి శివారు దుర్గాపురం జాతీయ రహదారి పక్కనే హెచ్. సి.ఎల్ దగ్గర హోటల్ హీట్ ప్యాలస్ ను ప్రముఖ న్యాయవాది కలపాల రమణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పొట్లూరి బసవరావు, నాగనబోయిన నాని, ఈర్ల చిన్న, టీడీపీ నాయకులు కాసర్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, టీడీపీ యువ నాయకుడు నిడమర్తి బుజ్జా రావు పాల్గొన్నారు.

## ఘనంగా కెమెరా దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జూన్29, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలంలో యువత ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా కెమెరా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లమోతు రత్నకుమార్, సెక్రెటరీ, పామర్తి రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు కేకు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్, మాట్లాడుతూ ఏ ఒక్క ఫోటోగ్రాఫర్ గాని, వీడియో గ్రాఫర్ గాని ఇబ్బంది పడకుండా ప్రోగ్రామ్స్ చేసుకోవాలని, స్టూడియోలో దిగే ఫోటోలు విషయంలో అందరూ ఒకే రేటు తీసుకోవాలని లేకపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయని, అలాంటి సమస్యల రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, నాగచారి, కాసిం, కె రమేష్, రాజశేఖర్, పెద్దబాబు, నాగమల్లేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వేమూరి ఆనంద సూర్యకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణాభ్యుదయానికి నడుంబిగించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవటానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బ్రాహ్మణులందరినీ సమైక్యపరచి ఒక త్రాటిపైకి తీసుకురావ టంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య చేసిన అవిశ్రాంత కృషి చేశారని రెండు దశాబ్దాల కాలంగా ఆనంద్ సూర్య పార్టీని, చంద్రబాబు నాయుడుని వీడకుండా ఉన్నారని, 2014లో వారి హయాంలో నందిగామ నియోజకవర్గంలో కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబడ్డాయని దానికి బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్గా నా వంతు కృషి చేశానని పెండ్యాల సుబ్బారావు తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇస్తానని చంద్రబాబు గతంలోనే వాగ్దానం చేసి ఉన్నందున పార్టీ ఘన విజయానికి కృషిచేసిన వేమూరి ఆనంద్ సూర్యకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వవల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అభ్యర్థించామని, పేరుకు అగ్రకులమే అయినప్పటికీ విద్యాఉద్యోగ ఉపాధి ఆర్థిక స్వావలంబన విషయం లో బ్రాహ్మణ కుటుంబాలు అత్యంత వెనుకబడి ఉన్నాయనీ.. బ్రాహ్మణులకు మేలు చేసే అంశంలో ఎన్నడూ వెనుకడుగు వేయని టీడీపీ అధినేత చంద్రబాబు బ్రాహ్మణుల ఉన్నతికి అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారనీ.. ఈ మేరకు ఆయన హామీ ఇవ్వటమే కాకుండా మేనిఫెస్టోలో సైతం పెట్టారని వివరించారు.

శనివారం మంగళగిరిలో జాతీయ కార్యాలయంలో నారా చంద్రబాబు ని, లోకేష్ బాబుని కలిసి తెలుగుదేశం పార్టీ ఘన విజయంలో బ్రాహ్మణులందరూ ఆనంద్ సూర్య నాయకత్వంలో కష్టపడి పని చేసామనీ.. బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలనీ పార్టీ కోసం కష్టపడిన ప్రతి బ్రాహ్మణునికి ప్రభుత్వంలో గుర్తింపు ఉండేలా మంచి స్థానం ఇవ్వమని కోరామనీ తెలిపారు. ఆనంద్ సూర్యకి ఎమ్మెల్సీ ఇవ్వటం వల్ల రాష్ట్రంలోని బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తారని పార్టీ పట్ల చంద్రన్న పట్ల కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా హనుమంతరావు నందిరాజు, సన్నిధానం కిషోర్ శర్మ,ములుగు కిరణ్, కృష్ణమూర్తి, శర్మ, ప్రకాష్ నందిరాజు, వంగర రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి ధ్యేయంగా పనిచేయడానికి కట్టుబడి ఉన్నాం





**పెడన, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి పట్నాభివృద్ధి ధ్యేయంగా పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలో ఉన్న 21 అంశాలలో ఐదు అంశాలకు ప్రతిపక్ష జనసేన కౌన్సిల్ సభ్యురాలు పావని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎజెండాలోని ఐదు అంశాలకు జనసేన కౌన్సిల్ సభ్యురాలు డీసెంట్ ప్రకటించింది అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సభ్యురాలు డీసెంట్ ఇస్తానన్న కౌన్సిల్ ఆమోదం జరిగితే తప్పకుండా జరిగి తీరుతుందని అన్నారు. కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాద్ మాట్లాడుతూ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి కార్యాలయంలో జీరో బడ్జెట్ ఉందని కనీసం జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉండటంతో ఎంతో శ్రమించి కేవలం ఒక్క నెలలోనే 30 లక్షల రూపాయల టాక్సు వసూలు చేసి మున్సిపాలిటీని ఒక గాడికి తీసుకొచ్చామని అన్నారు. ఆ విషయం అన్ని పత్రికలలో వచ్చిందని గుర్తు చేశారు. అయినా ప్రతి అంశంపై డీసెంట్ ఇస్తాను అని ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యురాలు అనటం పట్టణాభివృద్ధికి అడ్డుపడటమేనని తెలిపారు. అనంతరం జనసేన కౌన్సిల్ సభ్యురాలు మాట్లాడుతూ జీరో బడ్జెట్ పురపాలక సంఘ కార్యాలయం ఉంటే అప్పుడు మీ ప్రభుత్వమే అధికారులు ఉంది కదా అప్పుడు ఏం చేశారని ప్రశ్నించింది. ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్ సిబ్బంది కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ఫంక్షన్స్ చైన్ మెన్ రామారావుకు, పగిడమ్మ టైం స్కేల్ ఎన్నామర్ పదవి విరమణ కార్యక్రమాన్ని అసోసియేషన్ యూనియన్ మెంబర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ టు అసిస్టెంట్ కమిషనర్ 2, మేనేజర్ బి శ్రీనివాస్, అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ రమణ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ దార రాంబాబు, సెక్రెటరీ చలం, వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్, ట్రెజరార్ చదల నాగరాజు పాల్గొన్నార్ను.

## వృద్ధునికి ట్రై సైకిల్ పంపిణీ...



**వత్సవాయి జూన్ 29 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ చైర్మన్ బొగ్గవరపు వెంకట రాజారావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మాజీ మంత్రి నెట్టెం రఘురాం , మాజీ ఎమ్ ఎల్ సి తొండపు జనార్ధన్ సమక్షంలో వృద్ధునికి రూ 10,000.00 విలువైన ట్రైసైకిల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల ప్రముఖ నాయకులు వడ్లమూడి రాంబాబు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ మణికంఠ పాల్గొన్నారు.

## ప్రజల ఆశలు నెరవేర్చడమే కూటమి కర్తవ్యం



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్:**'సంక్షేమ పాలకుడు, సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ పేరును పెన్షన్ల కార్యక్రమానికి పెట్టారని, ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై మీ ఇంటి వద్దకొచ్చి సామాజిక పెన్షన్ల పంపిణీ జరుగుతుందని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని అందరి మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందన్నారు. ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తక్షణ కర్తవ్యం అని ఎన్నికలకు ముందే మ్యానిఫెస్టోలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పినట్లు పెన్షన్ను ఒకేసారి రూ.1000 పెంచాం అని, ఇకపై రూ.4000 పెన్షన్ ఇస్తాం అన్నారు. దివ్యాంగులకు రూ.3000 పెంచి, ఇకపై రూ.6000 ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పెన్షన్ లబ్దిదారులకు జూలై 1వ తేదీ నుంచే పెంచిన పెన్షన్లు ఇంటి వద్ద అందిస్తామన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నారు. పెన్షన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడుతుంది. ప్రజా శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి తీసుకొచ్చారు. పెరిగిన పెన్షన్తో ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రజా భద్రత మా బాధ్యత అని ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఎప్పుడూ మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని, చంద్రబాబుని ఆశీర్వదించమని కోరుకుంటున్నామన్నారు.

# మండవ రమ్యకృష్ణ మరణం టీడీపీకి తీరని లోటు



గన్నవరం, జూన్ 29, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ ఆకస్మిక మరణం ఆమె కుటుంబానికే కాకుండా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. నాలుగురోజుల క్రితం షిరిడి యాత్ర ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండవ రమ్యకృష్ణ కుటుంబ సభ్యులను శనివారం ఉదయం ఉంగుటూరు మండలం పెద్దఆవుటపల్లి లోని రమ్యకృష్ణ స్వగృహంలో వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పరామర్శించి ఓదార్చారు. రమ్యకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు రమ్యకృష్ణ క్రియాశీలకంగా వ్యవహరించారని, ధైర్యంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసారు. తనపై ఎన్ని పోలీసు కేసులు పెట్టి వేధింపులకు గురి చేసినా వాటికి ఎదురొడ్డి పోరాడిన తీరు స్ఫూర్తిదాయకం అన్నారు. గన్నవరం లో టీడీపీ కార్యాలయం ధ్వంసం చేసిన వైసీపీ గుండాలు తిరిగి టీడీపీ నాయకులు, కార్యకర్తలపైనే కేసులు పెట్టగా రెండు నెలలు అజ్ఞాతవాసం చేసారని గుర్తుచేశారు. వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలపై ప్రశ్నించ డంతో పాటు తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి లో బలోపేతం చేసేందుకు రమ్యకృష్ణ చేసిన కృషి ని కొనియాడారు. పార్టీ అధికారంలో రావటం కోసం ఎంతగానో కృషిచేసిన మండవ రమ్యకృష్ణ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే మరణించడం బాధాకరమన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో తన గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన రమ్యకృష్ణ ఇక లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నామ న్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసే ఆమె లేకపోవటం, గన్నవరంలో ప్రశ్నించే గొంతు మూగబోయినట్లయిందని, ఆమె కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోపాటు తాను అండగా ఉంటానని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యకమంలో మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, కొండేటి వెంకటేశ్వరరావు, గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి రమ, చిక్కవరపు నాగమణి, గరికపాటి నాగలక్ష్మి, గుడ్డేటి సుమతి, బుస్సే సరిత, దేవినేని సులోచన, మల్లేశ్వరి, బొమ్మసాని అరుణ, బడుగు ఝాన్సీ, బేతాళ ప్రమీలా రాణి, రాధిక, రవళి, నాగమణి, చిన్నాల లక్ష్మీనారాయణ, కొసరాజు సాయిరాం, పరుచూరి నరేష్, అయ్యప్పరెడ్డి వంగా, అలుగోజి నాగబాబు, యార్లగడ్డ లక్ష్మయ్య, కొండేటి కొండలరావు, కుందేటి నాని, మాదాల భాస్కరరావు, గొట్టుముక్కల కృష్ణయ్య, యార్లగడ్డ అజయ్ శేఖర్, కట్నేని శివనాగేశ్వరరావు, గుండపనేని నాగభూషణం, సజ్జా కిషోర్, మరీదు సాయి, రెబ్బా తంబి, షేక్ ఉమర్ ఖాన్, షేక్ పకీర్ అహ్మద్, గూడపాటి శ్రీ సత్య వరప్రసాద్, గారపాటి శ్రీను, గుడ్డేటి శ్యామ్, సల్లూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు రేపటి పౌరులపైనే ఉంది : ఎమ్మెల్యే కాగిత

పెడన, మేజర్ న్యూస్ : దేశ భవిష్యత్తు రేపటి పౌరులు పైనే ఉందని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు కాకర్లమూడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసే స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రమైన ఒక దేశమైన అభివృద్ధి చెందాలన్నా ఆ దేశ తలరాతను మార్చాలన్న రేపటి పౌరులైన విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కావున విద్యార్థులు అందరు చక్కగా చదువుకుని విద్యావంతులు కావాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి 1 దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ చదువుకోవడం వలన క్రమశిక్షణ అలవడుతుందని ప్రతీ ఒక్కరి జీవితంలో ఇది చాలా ముఖ్య మని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 వై వి హరనాథ్ మాట్లాడుతూ పెడన అర్బన్, రూరల్ కలిపి మొత్తం 67 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ నుండి 10వ తరగతి చదివే 4214 మంది విద్యార్థులు ఈస్టూడెంట్ కిట్ ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు.ఇందులో భాగంగా చదువుకునే పిల్లలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు 3 జతల



యూనిఫాం క్లాత్ నోటు పుస్తకాలు బ్యాగు బూట్లు డిక్షనరీ బెల్టు లు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ టీడీపీ మండల అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్ టీడీపీ కార్యదర్శి శీరం ప్రసాద్ సర్పంచ్ పరసా లక్ష్మీ కామేశ్వర రావు ప్రధానోపాధ్యాయులు హేమమాలిని కె.వి. మహాలక్ష్మి ఉపాధ్యాయులు గ్రామస్తులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

### సంఘటన జరిగిన గంటల వ్యవధిలో నిందితుడిని అరెస్ట్ చేసిన కృష్ణలంక పోలీసులు

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీ సమీపంలో ఈ నెల 27న రాత్రి సమయంలో ఎవరో ఒక వ్యక్తి మరొకరిని కత్తితో నరుకుతున్నాడు అని వచ్చిన సమాచారం మేరకు వెంటనే కృష్ణలంక పోలీస్ వారు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించి హతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు డి.సి.పి. అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో సౌత్ ఏ.సి.పి. జి.రత్నరాజు పర్యవేక్షణలో కృష్ణలంక ఇనస్పెక్టర్ ఏ. మురళీ కృష్ణ వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కదలికల పై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపధ్యంలో శనివారం ప్రత్యేక బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పున్నమి ఘాట్ వద్ద నిందితుడైన గద్దం శివ మణికంఠ ను అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో నిందితుడు విజయవాడ విద్యాధరపురం గుప్తా సెంటర్ కు చెందిన గద్దం శివ మణికంఠ (26) కొంత కాలం క్రితం సోషల్ మీడియా ద్వారా బాధితురాలైన యువతికి పరిచయమైనాడు, కొద్ది కాలం స్నేహంగా ఉండి ఫోన్ లలో మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలో బాధితురాలితో మణికంఠ ప్రేమిస్తున్నాను అని చెప్పగా ఇష్టం లేదని చెప్పి, అప్పటి నుండి బాధితురాలు మణికంఠతో మాట్లాడటం తగ్గించింది. అయినా మణికంఠ సదరు యువతి ఎక్కడకు వెళితే అక్కడకు వెళ్లి ప్రేమించమని వేధించడంతో కొద్ది రోజుల క్రితం యువతి ఆమె తల్లిదండ్రులకు విషయం చెప్పింది. హతుడైన తండ్రి అతని స్నేహితులతో కలిసి మణికంఠ వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మతో సదరు విషయంపై మాట్లాడగా ఆమె వారికి క్షమాపణ చెప్పి ఇంకెప్పుడు నాకొడుకు మీ అమ్మాయి జోలికిరాకుండా నేను చూసుకుంటాను అని చెప్పినట్లు, ఆ తరువాత ఈ విషయంలో ప్రతి రోజూ తల్లి కొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నాయని, వారివల్లే అమ్మ తనతో మాట్లాడటం లేదని కోపంతో ఏవిధంగానైన వారిని చంపాలనే ఉద్దేశంతో మణికంఠ పథకం వేసుకుని అప్పటి నుండి వారిని ఫాలో అవుతున్నాడు. ఈ నేపధ్యంలో ఈ నెల 27న ఆమె తండ్రికి భోజనం తీసుకుని కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీలోని కిరాణా షాప్ కి వెళ్ళి ఆమెను ఫాలో అయిన మణికంఠ వారిని చంపాలనే ఉద్దేశంతో మళ్ళీ ఇంటికి వెళ్లి ఒక కత్తిని తీసుకుని తిరిగి అక్కడ నుండి బృందావన కాలనీకి వెళ్లి వారు షాప్ కట్టేసే సమయం వరకు అక్కడక్కడే తిరుగుతూ వారు షాప్ క్లోజ్ చేసి ఇద్దరూ టి.వి.ఎస్.ఎక్స్.ఎల్. బండిపై బయలుదేరి వస్తుండగా మణికంఠ వారి బండిని తన బండితో గుద్దగా వారు కిందకు పడిపోయినారు. వారు తెరుకునేలోపు మణికంఠ తనతో తెచ్చుకున్న కత్తితో తండ్రి అయిన హతుడిపై విచక్షణా రహితంగా గాయపరిచినాడు, అనంతరం పక్కనే వారిస్తున్న యువతిని కూడా చంపాలనే ఉద్దేశంతో తలపై కత్తితో దాడి చేయగా ఆమె చేయి అడ్డుపెట్టి గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు రాకను గమనించిన మణికంఠ కత్తిని చూపిస్తూ బెదిరించి అక్కడ నుండి పారిపోయినాడు.చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రిలో చేర్చగా తండ్రి మరణించినట్లు డాక్టర్లు తెలిపినారు. బాధితురాలు అయిన యువతి తలకు, చేతికి గాయాలతో చికిత్స తీసుకుంటుంది. అక్కడ నుండి పారిపోయిన మణికంఠను భవానిపురం, పున్నమి ఘాట్ వద్ద అరెస్ట్ చేసి 2 ఏఎంఎం కోర్ట్ వారి ఎదుట హాజరపరచటమైనది.

## కలెక్టర్‌ని కలసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఇబ్రహీంపట్నం, జూన్ 29, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గుమ్మళ్ల సృజన ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం విజయవాడలోని కలెక్టర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జిల్లాను ప్రగతిపథంలో నిలిపే క్రమంలో తమవంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మైలవరం లోక్ అదాలత్‌లో 57 కేసులు పరిష్కారం

మైలవరం, జూన్ 29, మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పిలుపుమేరకు మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మైలవరం కోర్టు పరిధిలో లోక్ అదాలత్ 57 కేసులు పరిష్కారం అయ్యాయని సంస్థ చైర్మన్, మైలవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) ఎం శివ పార్వతి తెలిపారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి బ్యాంక్ కేసులు రాజీ చేసుకుని సమయం డబ్బు ఆదా చేసుకున్న కక్షిదారులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏడి ప్రసాద్,వీటి కిషోర్ సీనియర్ న్యాయవాదులు, మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓర్పు సహనాలతో ఆనందరావు సేవలు ఎనలేనివి



పెడన, మేజర్ న్యూస్ : తన క్రింది సహ ఉద్యోగులను కలుపుకుంటూ పురపాలక సంఘానికి ఎలక్ట్రిషియన్ గా ఉమ్మిటి. ఆనందరావు చేసిన సేవలు ఎనలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కొనియాడారు. ఈ మేరకు పెడన మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ హాలులో శనివారం ఉమ్మిటి ఆనందరావు పదవి విరమణ సత్కార సభకు ఘనంగా నిర్వహించారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాదు,బల్ల పద్మావతి, రాహితునిస్సా, అబ్దుల్ ఖయ్యుం (బాబూలాల్), గరికముక్కు సుభాష్ చంద్రబాబు,మట్ట శివ పావని, తిప్ప లక్ష్మీ నరసమ్మ, మెట్ల గోపి ప్రసాద్,సుమ ప్రియ, సిరివెళ్ల జయేశ్, పిచ్చుక నాగ సతీష్ బాబు, మెట్ల సుబ్రహ్మణ్యం, కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ సాహెబ్( మున్నా), పెడన మున్సిపల్ కమిషనర్ బి వెంకట రామయ్య,, పురపాలక సిబ్బంది సచివాలయ సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కల మద్దులమ్మ తల్లికి వరద పాశం



కంచికచర్ల జూన్ 29 మేజర్ న్యూస్ : మండలం లోని గొట్టుముక్కల అడవిలో వేంచేసి ఉన్న వర్ష ప్రధాయిని శ్రీ మద్దులమ్మ తల్లికి ఆదివారం మధ్యాహ్నం వరద పాశం మరియు అన్నదాన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు మద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తే వెంటనే వర్షాలు కురుస్తాయని ప్రజల గట్టి నమ్మకం. అందుకు గానుగ్రామ ప్రజలు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మద్దులమ్మ తల్లికి వరద పాశం కోసేందుకు నిశ్చయించినారు ,ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు అన్నదాన ఏర్పాట్లు కై శనివారం ట్రాక్టర్లతో కొండపైకి సామాన్లను నిర్వాహకులు తరలించారు. ఈ కార్యక్రమానికి ఆదివారం వేలాదిగా భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ వారు విజ్ఞప్తి చేశారు

# ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన భద్రత

## గోదామును తనిఖీ చేసిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్ డా. జి.సృజన











**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 29, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. శనివారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. సమన్వయ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను క్షుణ్నంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్నంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు



నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తతతో ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీ ప్రక్రియలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (తెదేపా)బీ వై.ఆంజనేయ రెడ్డి, ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆర్‌సీపీ)బీ బి.కిరణ్ (ఐఎన్‌సీ), వై.కృష్ణకిషోర్ (నవతరం పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీపై దృష్టిపెట్టండి

## జులై 1 ఉదయం 6 గంటలకే పంపిణీని ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 29, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ మార్గద ర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద పెరిగిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేందుకు పటిష్ట ప్రణాళికతో, సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ సృజన కలెక్టరేట్ నుంచి వర్చు వల్‌గా హాజరయ్యారు. లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దే పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సృజన డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించి లబ్ధిదారులందరికీ పెన్షన్ మొత్తం అందించేందుకు కృషిచేయాల న్నారు. గౌరవ ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారమిచ్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందని... ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినందున.. మొదటిరోజే 99 శాతం మేర పంపిణీ ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా సిబ్బందికి సరైన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు గౌరవ ముఖ్యమంత్రి లేఖను అందించడంతో పాటు ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ బాధితులకు డీబీటీ ద్వారా పెన్షన్ మొత్తం అందుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో డీ ఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి

# ఆత్మీయ వీడ్కోలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నగర పోలీస్ కమిష నరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ఈ రోజు పదవీ విరమణ చేయనున్న తొమ్మిది మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించి నందుకు గాను సీ.ఎస్.డబ్ల్యూ. డిప్యూటి కమీషనర్ అఫ్ పోలీస్ బి.రామకృష్ణ, పోలీస్ కంట్రోల్ రూమ్ సబ్‌ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ సి.హెచ్ మహేష్ బాబు, భవానిపురం అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్. గంగాధార రావు, సి.సి.ఆర్.బి. అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ కె.శ్రీనివా సరావు, పోలీస్ కంట్రోల్ రూమ్ అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఎం.డి.సైపుల్లా, పటమట అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఎం.రామ కృష్ణారావు, పెనుగ్రంచిప్రోలు అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఎస్.బాబు, ఏ.కొండూరు అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఐ.వెంకటేశ్వర రావు, సి.ఏ,ఆర్. ఏ.ఆర్.హెడ్ కానిస్టేబుల్ కె.తిరుపతయ్యలను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి, ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.ఎస్.బి. టి.కనకరాజు, ఏ.ఓ. రంగారావు, ఏ.ఆర్.ఏ.సి.పి. డి.ప్రసాద రావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.